నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
1
ఆదివారం | 23 జూన్ 2024 | www.navatelangana.com

పార్టీలో గ్రూపులు కడితే కఠిన చర్యలు తప్పవు



జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ

నవతెలంగాణ-గజ్వేల్ : కాంగ్రెస్ పార్టీకి పనిచేయని వ్యక్తులు గజ్వేల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీలో జోక్యం చేసుకొని పార్టీని అప్రతిష్ఠ చేస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ మండిపడ్డారు. శనివారం గజ్వేల్ నియోజకవర్గంకు చెందిన పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున శనివారం హైదరాబాద్‌కు తరలివెళ్లి మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎన్నికల్లో పార్టీ కోసం పని చేయని వ్యక్తి నియోజకవర్గంలో గ్రూపులు కడుతున్నారని ఆమె మండిపడ్డారు. గజ్వేల్ నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి సూచించిన విధంగానే అభివృద్ధి జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. నర్సారెడ్డిని వ్యతిరేకించి గ్రూపులు కడితే పార్టీ నష్టపోతుందని ఆమె పేర్కొన్నారు. నర్సారెడ్డి నియోజకవర్గంలో కష్టపడుతున్నారని ఆమె తెలిపారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గంలో 10 సంవత్సరాల్లో కష్టపడ్డ కార్యకర్తలను నర్సారెడ్డి గుర్తిస్తున్నారని, పార్టీలో అందరూ కలిసికట్టుగా ఉండాలని సూచించారు. మంత్రిని కలిసిన వారిలో సర్దార్ ఖాన్, నాయకులు ఎలక్షన్ రెడ్డి, భూమిరెడ్డి, గాడి పల్లి భాస్కర్, నరేందర్ రెడ్డి, అంక్షారెడ్డి, సుమారు 300 మంది కార్యకర్తలు ఉన్నారు.

ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

నవతెలంగాణ-మెదక్ టౌన్

మెదక్ డిపోలో ఉన్నటువంటి సమస్యల గురించి యాజమాన్యానికి గత కొన్ని రోజుల నుంచి సమస్యలు పరిష్కరించాలని విన్నవించుకున్నప్పటికీ పరిష్కరించనందుకు ముకుమ్మడిగా శుక్రవారం నుంచి విధులను బహిష్కరించినారు. దీంతో సుమారు 40 బస్సులు నిలిచిపోయాయని అందువలన యాజమాన్యం వెంటనే నిర్లక్ష్యం చేయకుండా మెదక్ డిపో ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి పారిశ్రామిక శాంతిని నెలకొల్పాలని రాష్ట్ర ఎస్‌డబ్ల్యూయూ ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ కె..హనుమంతు ముదిరాజ్ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఆర్టీసీలో యూనియన్‌లు లేకపోవడంతో చట్ట వ్యతిరేక డ్యూటీ లతో రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ ఉద్యోగులకు యాజమాన్యం రకరకాలుగా అనేక విధంగా వేధింపులకు గురి చేస్తుందని అటువంటి పద్ధతులు మెదక్ డిపోలో మితిమీరడంతో వాళ్ల విధులను బహిష్కరించారని అన్నారు.యాజమాన్యం ప్రెస్టేజ్ కు పోకుండా మెదక్ డిపోలో ఉన్నటువంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని హనుమంతు ముదిరాజ్ కోరారు.

త్వరలోనే గజ్వేల్‌లో నామినేటెడ్ పదవులు భర్తీ

మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు



నవతెలంగాణ -గజ్వేల్

త్వరలోనే గజ్వేల్ నియోజకవర్గంలో నామినేటెడ్ పదవులను సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గజ్వేల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో భర్తీ చేస్తామని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. శనివారం గజ్వేల్ నియోజకవర్గం నుంచి దాదాపు 200 మందికి పైగా కార్యకర్తలు నాయకులు హైదరాబాద్‌లో మంత్రిని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గంలో నామినేటెడ్ పదవులు పార్టీకి కష్టపడ్డ వారికి దశలవారీగా దక్కుతాయని అన్నారు. గత పది సంవత్సరాలుగా నర్సారెడ్డితో ఉన్న కార్యకర్తలు, నాయకులకు పదవులు వస్తాయన్నారు. పార్టీలో ఉండి పదవులు ఆశించడం తప్పు కాదని, గ్రూపులు కట్టడం పార్టీకి నష్టం కలిగిస్తుందన్నారు. పార్టీకి వ్యతిరేకంగా కొందరు పనిచేస్తున్నారని తన దృష్టికి వచ్చిందని, గజ్వేల్ నియోజకవర్గంలో నర్సారెడ్డి బాస్ అని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుపోయి, నామినేటెడ్ పదవుల భర్తీపై దృష్టి పెడతామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు అంక్షారెడ్డి, నరేందర్ రెడ్డి, సర్దార్ ఖాన్, ఎలక్షన్ రెడ్డి, భూమిరెడ్డి, గాడి పల్లి భాస్కర్, సమీర్, వివిధ మండలాల చెందిన పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.

మహిళలు..@ 2500/-

- నెలకు రూ.2500 సాయంపై ఆశలు
- రేషన్‌కార్డు తప్పని సరి...కుటుంబ ఆదాయం రూ.2 లక్షల పరిమితి
- ఇంట్లో ఫించన్‌దారులుంటే నో ఛాన్స్
- సిద్ధమవుతున్న మార్గదర్శకాలు..త్వరలో పథకం అమలు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

మహాలక్ష్మి పథకంలో అర్హులెవరవుతారనేది ప్రభుత్వం రూపొందించే మార్గదర్శకాలను బట్టి తేలనుంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఆర్థిక స్వావలంభన కల్పించే ఉద్దేశంతో ప్రకటించిన మహాలక్ష్మి పథకానికి తుది మెరుగులు దిద్దుతున్నారు. ఆరు గ్యారంటీల్లో భాగంగా మహిళలకు నెలకు రూ.2500 సాయం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. తెల్లరేషన్‌కార్డు ఉన్న మహిళలందరూ ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూస్తున్నారు. పథకం అమల్లో విధించే షరతులు ఎలా ఉంటాయనేది చర్చ కూడా ఉంది. అయితే ఇప్పటికే జిల్లా అధికార యంత్రాంగానికి ఆదేశాలు అందినట్లు తెలుస్తుంది. ఉమ్మడి మెదక్ జిల్లాలో మహిళలంతా సర్కార్ సాయం కోసం ఎదురు చూస్తున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం మరో ముందడుగు వేస్తూ రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేసేందుకు సిద్ధమైంది. అదే విధంగా మహిళలకు ఇచ్చిన హామీ మేరకు మహాలక్ష్మి పథకాన్ని కూడా అమలు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఇటు రైతులు అటు మహిళల్ని ఏకకాలంలో మెప్పించే దిశగా ప్రభుత్వం పావులు కదుపుతోంది. మహిళలకు ప్రతి నెలా రూ.2500 ఆర్థిక సహాయం అందించే పథకం పట్ల ప్రజల్లో ఆసక్తి నెలకొంది. ఎవరికి ఆర్థిక సహాయం అందిస్తారో అనేది స్పష్టత లేకపోయినా సర్కార్ సాయం చేస్తుందన్న ఉత్కుకత మాత్రం మహిళలల్లో కనిపిస్తుంది. ఉమ్మడి మెదక్ .జిల్లాలో 8.50 లక్షల రేషన్‌కార్డులున్నాయి. వీటిల్లో విధిగా ఒకరు నుంచి ఇద్దరు ముగ్గురు మహిళల పేర్లు నమోదై ఉన్నాయి. ఇంటికో మహిళలను లెక్కించినా ఉమ్మడి మెదక్ జిల్లాలో 8.50 లక్షల మంది మహాలక్ష్మి పథకం కింద ఆర్థిక సహాయం అందుతుందన్న ఆశతో ఉన్నారు. రేషన్‌కార్డులో నమోదైన మహిళల్లో 60 ఏళ్ల పైబడిన వృద్ధులున్నారు. వీరంతా ఫించన్‌దారులుగా ఉన్నారు. అలాగే పెళ్లిగాని వాళ్లు కూడా రేషన్‌కార్డులో నమోదై ఉన్నారు. వాళ్లంతా కూడా పథకానికి అర్హులు కారు. వృద్ధులు, పెళ్లికాని వాళ్లు పోగా మిగిలిన మహిళలంతా కూడా మహాలక్ష్మి పథకం కోసం ఆశపడుతున్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో స్వయం సహాయ మహిళా సంఘాల్లో సభ్యులుగా చేరిన మహిళలు మూడు జిల్లాల్లో కలిపి 4.5 లక్షల మంది వరకు ఉన్నారు. ఏ లెక్కన చూసినా ఉమ్మడి జిల్లాలో 4 లక్షల మంది వరకు మహిళలు ఆర్థిక సహాయం కోసం ఆశగా చూస్తున్నారు.

ఫించన్ ఉంటే నో ఛాన్స్

మహిళలకు నెలకు రూ.2500 ఆర్థిక సహాయం అందించే పథకంలో ఏ నిబంధనలు ఉంటాయనేది ప్రభుత్వం ప్రకటన తర్వాత తేలనుంది. అయితే ఇప్పటికే కొంత కసరత్తు చేసినందున ఒక ఇంట్లో చేయూత ఫించన్ అందితే ఆ ఇంట్లోని మహిళలకు ఈ పథకంలో సాయం అందబోదని తెలుస్తుంది. అలాగే వివాహం కాని మహిళలకు కూడా నో ఛాన్స్ అంటున్నారు. కుటుంబంలో మహిళా యజమానురాలై తెల్ల రేషన్‌కార్డు కల్గి ఉండాలంటున్నారు. కుటుంబ ఆదాయం సంవత్సరానికి రూ.2 లక్షలకు మించి ఉండకూడదంట. సీఎం రేవంత్‌రెడ్డి విధి విధానాల్ని ప్రకటించిన తర్వాత మరింత స్పష్టత రానుంది.



పథకం అమలుకు రంగం సిద్ధం

రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు నెలకు రూ.2500 ఆర్థిక సహాయం అందించేందుకు శ్రీకారం చుట్టనుంది. జులైలో పథకాన్ని అమలు చేయనున్నట్లు చెబుతున్నారు. జులైలో పథకాన్ని ప్రకటించంతో పాటు అదే నెల నుంచి డబ్బులు ఇస్తారా లేక ఆగస్టు నుంచి ఇస్తారా అనేది అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే జిల్లా యంత్రాంగాల్ని అప్రమత్తం చేసింది. ఖరారు చేసే మార్గదర్శకాల ప్రకారం సిద్దిపేట, మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో ఉన్న మహిళలల్లో అర్హులెవరనేది గుర్తించేందుకు సిద్ధం అవుతున్నారు. మూడు జిల్లాల్లోనూ కలెక్టర్లు, డీఆర్‌డీఎ అధికారులు పథకం అమలుకు సంబంధించిన ప్రిపరేషన్ చేస్తున్నారు. ఇప్పటికే ప్రజా పాలనలో వివిధ పథకాల కోసం ప్రజల నుంచి దరఖాస్తుల్ని స్వీకరించారు. వాటిని ప్రామాణికంగా తీసుకుని లబ్ధిదారుల కూర్పు చేస్తారంటున్నారు. అప్పట్లో దరఖాస్తు చేసుకోని వాళ్ల నుంచి కూడా దరఖాస్తుల్ని స్వీకరించే అవకాశముందంటున్నారు.

హైవే రోడ్డు పనులలో నష్టపోతున్న రైతుల ఆందోళన



నవతెలంగాణ-హవేలీ ఘనపూర్ :

మెదక్ బోధన్ ప్రధాన రహదారిపై పనులలో రైతులు నష్టపోతున్నామని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో మండలంలోని పోచమ్మ రాల్ గ్రామానికి చెందిన రైతులు రోడ్డు వెడల్పులో నష్టపోతున్న రైతులకు నష్టపరిహారం చెల్లించాలని స్థానిక నయాబ్ తహశీల్దార్‌కు వినతి పత్రం పోచమ్మరల్ గ్రామస్తులు అందజేశారు. ఈ సందర్భంగా పోచమ్మరాల్ గ్రామస్తులు మాట్లాడుతూ మెదక్ బోధన్ వెళ్లే మార్గంలో రోడ్డు వెడల్పు పనులు జరగడంతో పోచమ్మ రాల్ గ్రామంలో రోడ్డు వెడల్పు చేసేందుకు పోయే భూముల రైతులను గుర్తించి వారికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. భూములు కోల్పోయే రైతులను అసరా చేసుకొని వేరే రైతులు స్థానికంగా లేనివారు కూడా కార్యాలయాల చుట్టూ పైరవీలు చేసుకుని సర్వే నంబర్లను మార్చి లబ్ధి పొందాలని కొందరు ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. తహశీల్దార్ కార్యాలయం నుంచి సిబ్బందిని కలుపుకొని మెదక్ బోధన్ హైవే రోడ్డు నిర్మాణ పనుల్లో నష్టపరిహారం గురించి మోసం చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని వారిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. నిజమైన భూమి నష్టపోయిన రైతుకు నష్టపరిహారం ఇప్పించాలని వారు కోరారు. పోచమ్మ రాల్ గ్రామంలో కొందరు తమ భూమి రోడ్డు పనుల్లో పోతుందని నకిలీ పత్రాలు సృష్టించి ప్రభుత్వం ఇచ్చే నష్టపరిహారం కొరకు ప్రయత్నం చేస్తున్నారని వారిని గుర్తించి నిజమైన లబ్ధిదారులకు ప్రభుత్వం సహాయం చేయాలని వారు కోరారు.........

బొగ్గు గనుల వేలాన్ని వెంటనే ఆపాలి

- ప్రయివేటీకరణ చేస్తే పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం
- సింగరేణికే బొగ్గు బావులు కేటాయించాలి
- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బి.మల్లేష్

నవతెలంగాణ-సంగారెడ్డి

బొగ్గు బావుల ప్రయివేటీకరణ ఆపాలని, సింగరేణికి బొగ్గు బావులకు కేటాయించాలని సీఐటీయూ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బీరం మల్లేశం అన్నారు. సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శనివారం సంగారెడ్డిలోని సుందరయ్య భవన్ నుంచి న్యూ బస్టాండ్ వరకు ప్రదర్శనగా వెళ్లి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి రాగానే ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటు కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి వెంటనే పూనుకుందన్నారు. దేశ వ్యాప్తంగా 60 బొగ్గు బ్లాక్‌లను వేలంపాట ద్వారా ప్రైవేట్ కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్ని స్తున్నదని.. అందులో భాగంగానే తెలంగాణలోని సింగరేణి ప్రాంతంలోని శ్రావణపల్లి బొగ్గు బ్లాక్‌ను కూడా వేలం వేస్తు న్నారన్నారు. దాన్ని వెంటనే ఆపాలని, తెలంగాణ నుంచే గనుల మంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి వెంటనే వేలం వేయడాన్ని ఆపాలని డిమాండ్ చేశారు. ఈ బొగ్గు బ్లాక్‌ను వేలం ద్వారా కాకుండా నేరుగా సింగరేణికే కేటాయించాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో వేలాదిమంది పనిచేస్తూ ఉపాధి పొందుతున్నారని ప్రయివేటు పరమైతే ఉపాధి కూలిపోయే అవకాశం ఉందన్నారు. లాభాల్లో నడుస్తున్న సింగరేణిని ఆదాని, అంబానీ, కార్పొరేట్ శక్తులకు అప్పచెప్పేందుకు మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదన్నారు. లాభాలతో నడు స్తూ ఉపాధినిస్తున్న బొగ్గు బ్లాక్‌ల వేలాన్ని వెంటనే ఆపాలని, బొగ్గు బావులను సింగరేణికి అప్పజెప్పాలని లేనిచో రాష్ట్ర వ్యాప్తంగా కేంద్రంలోని బీజేపీ మోడీ ప్రభుత్వానికి వ్యతిరే కంగా మరో పోరాటం తప్పదని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభు త్వం సింగరేణి బొగ్గు భవలను ప్రయివేటుపరం చేయ కు ండా అడ్డుకోవాలని, వేలంతో సంబంధం లేకుండా సింగ రేణికే కేటాయించే విధంగా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావా లన్నారు. సింగరేణి కాపాడుకోవడం కోసం కార్మికులతో పాటు అన్ని సంఘాలు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు నా యకులు యాదగిరి, ప్రసన్న రావు, బాలరాజు, ఆలీ, ప్రవీణ్, వెంకట్ రెడ్డి, దేవరాజ్, అశోక్, శివ, చంద్రయ్య, వేణు, బాల్ రెడ్డి, ప్రేమ్‌సాగర్, లక్ష్మణ్, యాదయ్య పాల్గొన్నారు.

నవతెలంగాణ-మెదక్ టౌన్

సింగరేణి బొగ్గు గనులను కేంద్ర బీజేపీ ప్రభుత్వం వెంటనే మానుకోవాలని సీఐటీయూ కార్యదర్శి, ఉపాధ్యక్షులు బస్వరాజు, ఏ.మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మెదక్ పోస్టాఫీసు అంబేద్కర్ విగ్రహం దగ్గర సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి, ఉపాధ్యక్షులు బస్వరాజు, ఏ.మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ఈ 3వ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత దూకుడుగా నిర్ణయాలు చేస్తుందన్నారు. అనేక మందికి జీవనోపాధి అయినా సింగరేణి సహజ వనరులు అయినా బొగ్గు గనులను కేంద్ర ప్రభుత్వం పూర్తి భాధ్యత వహించి నిర్వాహించాల్సింది పోయి ప్రైవేటు చేయాలని ఆలోచించడం అన్యాయమని వారు మండి పడ్డారు. పర్మినెంట్ కార్మికుల, ప్రభుత్వ, ప్రజా సంపదను కాపాడవలసిన ప్రభుత్వమే దుర్మార్గంగా ప్రవేటు పరం చేయడం మంచిది కాదన్నారు. కార్పొరేట్ వ్యక్తుల ఆస్తులు పెంచడం కోసం కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తుందన్నారు. ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తే కార్మికుల పొట్టకొట్టడమే కాకుండా, ప్రజా ఆస్తులను కొల్లగొట్టడం అవుతుందన్నారు. సహజ వనరులను





ప్రజా శ్రేయస్సు కోసం ప్రభుత్వం భాద్యతగా తీసుకుని నడపాలని, సింగరేణి కంపనీకె బొగ్గు గనులను కేటాయించాలని, బొగ్గు గనుల బావులను సింగరేణికె కేటాయించాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించారు. ప్రభుత్వ అస్తులన్నింటిని ఒక్కొక్కటిగా ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తూ చేతులు దులిపేసుకుంటుందన్నారు. ప్రభుత్వ ఆస్తులను ప్రభుత్వమే బాధ్యతగా నిర్వహించాలన్నారు. సింగరేణి బొగ్గు గనుల తవ్వకాలను ప్రయివేట్ కార్పొరేట్‌లకు అప్పగిస్తే పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా పోరాటం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు, బాలమణి, కోశాధికారి నర్సమ్మ పాల్గొన్నారు.

జల్సాలకు అలవాటు పడి చోరీలు చేస్తున్న యువకులు

255 సెంట్రింగ్ డబ్బాలు, 99వేల నగదు పట్టివేత
రూ.3.30 లక్షల చోరీ
చోరీకి పాల్పడిన పదిమంది యువకులు,
డబ్బాలు కొనుగోలు చేసిన వ్యాపారి రిమాండ్‌కు తరలింపు
కేసును వెల్లడించిన జిల్లా ఎస్పీ బాలస్వామి

నవతెలంగాణ-కౌడిపల్లి





జల్సాలకు అలవాటు పడి యువకులు తరచూ చోరీలకు పాల్పడుతున్నారని మెదక్ జిల్లా ఎస్పీ బాలస్వామి పేర్కొన్నారు. మండల కేంద్రమైన స్థానిక పోలీస్ స్టేషన్లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడారు. సెంట్రింగ్ డబ్బాలు చోరీ చేసిన పది మంది యువకులను, నేరస్తులు దొంగలించిన సెంట్రింగ్ డబ్బాలను కొనుగోలు చేసిన స్క్రాప్ వ్యాపారి నారాయణ నింగప్పను అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. జిల్లాలో కొల్చారం, కౌడిపల్లి, శంకరంపేటఏ మండలాల్లో 15 రోజుల నుంచి సెంట్రింగ్ డబ్బాలు చోరీ అవుతున్నాయని ఐదు కేసులు నమోదయ్యాయి. వీళ్లంతా రాత్రి సమయాల్లో హైవే పక్కన ఉన్న కొత్త ఇల్లు నిర్మిస్తే అక్కడ సెంట్రింగ్ బాక్సులు కనిపిస్తే ట్రాలీ ఆటోలో ఎత్తుకెళ్లే దొంగల ముఠాగా తయారయింది. కౌడిపల్లి ఎస్సై రంజిత్ రెడ్డి, కానిస్టేబుళ్ల భాగయ్య, శ్రీకాంత్, ఉపేందర్ నిఘ పెట్టారు. దీనిలో భాగంగానే రాత్రిపూట ట్రాలీ ఆటోలో సెంట్రింగ్ డబ్బాలు విషయం తెలుసుకున్న పోలీసులు నిఘా పెట్టారు. నిఘాలో భాగంగా రాత్రిపూట పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో ట్రాలీ ఆటో, ప్యాసింజర్ ఆటో, బైక్‌పై కొంతమంది వ్యక్తులు కనిపించారు. దీంతో కౌడిపల్లి ఎస్సై రంజిత్ రెడ్డితో పాటు ఉన్న కానిస్టేబుళ్ల బాగయ్య, ఉపేందర్, శ్రీకాంత్, వెంబడించినప్పటికీ దొంగలు దొరకలేదు. సీసీ కెమెరా ఫుటేజ్ ఆధారంగా ఆటో నెంబర్ పసిగట్టి నిఘా పెట్టారు. సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం పల్పనూరు వద్ద పలు స్క్రాప్ దుకాణాలు ఎంక్వయిరీ చేశారు. మహబూబ్ నగర్ జిల్లా మక్తల్‌కు చెందిన నారాయణల్లా నింగప్ప స్క్రాప్ దుకాణంలో చోరీ చేసిన 255 సెంట్రింగ్ డబ్బాలు గుర్తించారు. దీంతో చోరీకి పాల్పడిన పదిమంది యువకులు మక్కాని నవీన్ శివంపేట ద్యారంగుల అనిల్ రంగంపేట, సంపంగి విజయ్ శివంపేట, మక్కాని పవన్ శివంపేట, వడ్డే శ్రీకాంత్ శివంపేట, వడ్డే యాదయ్య రంగంపేట, వడ్డే దుర్గ ప్రసాద్ రంగంపేట, వాదిల దుర్గ ప్రసాద్ నాగసాన్పల్లి, ద్యారంగుల శ్రీనివాస్ రంగంపేట, దండుగుల ప్రవీణ్ అల్లాదుర్గ్, స్క్రాప్ వ్యాపారి నారాయణల్లా నింగప్ప మహబూబ్‌నగర్ జిల్లా మక్తల్‌లోను దొంగతనం చేసినట్లు గుర్తించి 11 మందిని పోలీస్ స్టేషన్లో హాజరు పరిచారు. అంతా వడ్డెర కులానికి చెందిన వారే ఉన్నారని వీళ్ళ వయసు 19-23 సంవత్సరాల యువకులే రాత్రి సమయాల్లో చోరీలకు పాల్పడుతూ సెంట్రింగ్ డబ్బాలు ఎత్తుకెళ్తున్నారని తెలిపారు. చోరీ చేసిన పదిమంది యువకులు 255 సెంట్రింగ్ డబ్బాల విలువ రూ. 2.30 లక్షలు కాగా 99000 వేలు నగదు దొంగలించారని తెలిపారు. మొత్తం విలువ 3.30 లక్షలు చోరీకి పాల్పడ్డారని తెలిపారు. గతంలో సూర్యపేట జిల్లాకు చెందిన దొంగల ముఠా వెతికి పట్టుకొని రిమాండ్ చేయగా కొంతవరకు చోరీలు తగ్గాయని. ఈ మధ్యకాలంలో సంగారెడ్డి జిల్లాకు చెందిన ఈ కొత్త ముఠా అంతా యువకులే కలిసి రాత్రిపూట చోరీలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఎంతో శ్రమపడి దొంగల ముఠాను పట్టుకున్న కౌడిపల్లి ఎస్సై రంజిత్ రెడ్డి, కానిస్టేబుళ్ల బాగయ్య, శ్రీకాంత్, ఉపేందర్‌లను ఎస్పీ బాలస్వామి అభినందించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ డి.ఎస్.పి వెంకట్ రెడ్డి, నర్సాపూర్ సిఐ జాన్ రెడ్డి, కౌడిపల్లి ఎస్సై రంజిత్ రెడ్డి పాల్గొన్నారు.


న్యాయం చేయాలని మృత దేహంతో రోడ్డుపై బైఠాయించి ఆందోళన

నవతెలంగాణ - నార్సింగి



మండల పరిధి గ్రామమైన నర్సంపల్లి గ్రామానికి చెందిన పైతిరి అంజయ్య ఈ నెల 5న ట్రాక్టర్, ద్విచక్ర వాహనానికి జరిగిన రోడ్డు ప్రమాదం లో తీవ్రంగా గాయపడి హైదరాబాద్ లోని గాంధీ ఆసుపత్రిలో గత 15 రోజులుగా చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందాడు. పోస్టు మార్టం అనంతరం శనివారం రాత్రి 8 గంటల ప్రాంతంలో నార్సింగి పట్టణ కేంద్రానికి చేరుకున్న మృత దేహం తో మృతుని బంధువులు పెద్ద సంఖ్యలో రోడ్డు పై బైఠాయించి మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని ఆందోళన చెబట్టారు. ప్రమాదానికి కారణమైన వారికి కఠినంగా శిక్షించాలని, మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రామాయంపేట సీఐ వెంకటరాజా గౌడ్, నార్సింగి ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దిన్ సిబ్బందితో ఆందోళన స్థలానికి చేరుకొని మృతుని బంధువులతో మాట్లాడి ప్రమాదానికి కారణమైన ట్రాక్టర్ డ్రైవర్, యజమాని పై కేసు నమోదు చేశామని, వారి పై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని, మృతుని కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చి సముదాయించి ఆందోళన విరమింప చేశారు.

రెగ్యులర్ ఉపాధ్యాయుల్లేక తీవ్ర ఇబ్బందులు




నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

మండలంలోని జూకల్ శివారులో గల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాలలో దాదాపు 600 విద్యార్థులకు గాను 40 మంది బోధన సిబ్బంది ఉండగా అందులో కేవలం ఆరుగురు రెగ్యులర్ ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నారని.. దాంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని పేరెంట్స్ కమిటీ చైర్మెన్ రాజునాయక్, నర్సాపూర్ శంకర్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ.. 40 మందిలో ఆరుగురు మినహా.. మిగతా ఉపాధ్యాయులు పార్ట్ టైం విధులు నిర్వహిస్తున్నారన్నారు. రెగ్యులర్ ఉపాధ్యాయులు లేకపోవడంతో పాఠశాలలు ప్రారంభమై పది రోజులు గడుస్తున్నా.. ఇంతవరకు ఎందుకు రావడం లేదని విద్యార్థులకు కనీసం ఫోన్ కూడా చేయట్లేదన్నారు. రెగ్యులర్ ఉపాధ్యాయులు లేకపోవడంతో.. కొంత మంది టీసీలు తీసుకుని వెళ్తున్నారన్నారు. ఈ విషయమై ఆర్సీఓని అడిగినా.. స్పందించట్లేదన్నారు. పార్ట్ టైం ఉపాధ్యాయులకు విద్యార్థుల తల్లిదండ్రులు ఫోన్ చేయగా తాము అందులో పని చేయడం లేదని సమాధానం చెబుతున్నారన్నారు. దాంతో తమ పిల్లల భవిష్యత్తు ఏమవుతుందోనని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారన్నారు. పక్కనే ఉన్న నల్లవాగు, సింగూరు, హత్నూర హాస్టల్లో ఉన్న పిల్లలు ఇప్పటికే పాఠశాల నుంచి వెళ్లిపోయారన్నారు.

ఆర్సీఓను సస్పెండ్ చేయాలి

- నడిమిదొడ్డి పవన్, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి



నిర్లక్ష్యంగా వ్యహరిస్తున్న ఆర్సీఓను సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి పవన్ డిమాండ్ చేశారు. గతంలో అనేక అక్రమాలతో పాటు.. విద్యార్థుల పట్ల దురుసుగా ప్రవర్తించారని ఆరోపించారు. నల్లవాగు నారాయణఖేడ్ గురుకులంలో అవినీతి అక్రమాలకు పాల్పడినా.. ఇప్పటివరకు చర్య తీసుకోలేదన్నారు. వెంటనే ఆర్సీఓను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

పీడీఎస్‌యూ జనరల్ కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పీడీఎస్‌యూ)రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సమావేశాలు జూలై 6, 7 తేదీల్లో టీఎన్జీవో భవన్‌లో ఉంటాయని.. ఈ సమావేశాలను విజయవంతం చేయాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు ఎం.సురేష్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం టీపీటీఎఫ్ ఆఫీస్ ఆవరణలో కరపత్రం ఆవిష్క రించారు. అనంతరం సురేష్ మాట్లాడుతూ.. ప్రయివేట్ యూనివర్సిటీలకు, కార్పొరేట్ సంస్థలకు మొత్తం విద్యారంగాన్ని ధారాదత్తం చేస్తున్న విధానాలకు వ్యతిరేకంగా విద్యార్థులను సమీకరించేలా ఉద్యమిస్తామన్నారు. విద్యా రంగం పూర్తిగా ప్రభుత్వరంగంలోనే కొనసాగి అందరికీ ఒకేరకమైన సమానమైన విద్య ఉండేలా పోరాడాలని పిలుపుని చ్చారు. ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేసే దిశగా నూతన ప్రభుత్వం వెంటనే దృష్టి సారించాలని విజ్ఞప్తి చేస్తూ భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణను ఈ జనరల్ కౌన్సిల్ ప్రకటించబోతోందన్నారు. ఈ కౌన్సిల్‌కు రాష్ట్ర నలుమూలల నుంచి వందలాది విద్యార్థి ప్రతినిధులు హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షులు సందీప్ జిల్లా నాయకులు మనోహర్, శ్రీధర్, అరుణ్, సాయి, రఘు, రిహాన్, అజ్జాన్, శాధల్, శివ తదితరులు పాల్గొన్నారు.

జూలై 10లోగా కెనాల్ నిర్మాణానికి పెగ్‌మార్కింగ్ పూర్తి చేయాలి

రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులను ఆదేశించిన మంత్రి పొన్నం ప్రభాకర్

నవ తెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్





గౌరవెల్లి పాప్రాజెక్టు ద్వారా రైతులకు సాగు నీరందించేందుకుగాను జూలై 10వ తేదిలోగా కెనాల్ నిర్మాణానికి పెగ్‌మార్కింగ్‌ను పూర్తి చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. సిద్దిపేట జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో శనివారం రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరితో కలిసి గౌరవెల్లి ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కెనాల్ నిర్మాణంపై రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గౌరవెల్లి ప్రాజెక్టు నిర్మాణం 95% పూర్తయినందున గౌరవెల్లి ప్రాజెక్టు ద్వారా రైతులకు లబ్ది చేకూర్చుటకు పంట పొలాలకు త్వరగా సాగునీరు సరఫరా చేసేందుకు అవసరమైన డిస్ట్రిబ్యూటరీ కెనాల్ నిర్మాణాలకు అవసరమైన అక్కన్నపేట మండలంలో 132 ఎకరాలు, హుస్నాబాద్ మండలంలో 235 ఎకరాలు, కోహెడ మండలంలో 304 ఎకరాల భూమి సర్వే చేసి పెగ్ మార్కింగ్‌ను జులై 10వ తేదీలోగా పూర్తి చేయాలన్నారు. రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులు ఈ పనులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మళ్లీ జూలై 11వ తేదీన సమావేశం నిర్వహిస్తానని తెలిపారు. గౌరవెల్లి ప్రాజెక్ట్ 95% పూర్తయినందున మిగతా 5 శాతం పూర్తి కాకపోతే వర్షాకాలంలో డ్యాంకు ఇబ్బంది కలుగుతుందన్నారు. మిగతా 5 శాతం పూర్తి చేసేందుకు అనుమతి కోసం నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌ను కోరాలని అధికారులకు సూచించారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో ఇరిగేషన్ శాఖ కింద 500కు పైగా చెరువులు ఉన్నాయని, గౌరవెల్లి ప్రాజెక్టు రైట్ కెనాల్ 47 కిలోమీటర్లు మరియు లెఫ్ట్ మెయిన్ కెనాల్ 14 కిలోమీటర్ల ద్వారా హుస్నాబాద్ నియోజకవర్గంలోని చెరువులకు సాగునీరు సరఫరా చేసేందుకు అవసరమైన పనులను మూడు కేటగిరీలుగా గుర్తించి పనులను చేపట్టాలన్నారు. మెయిన్ కెనాల్‌లో నీరు వస్తే రైతులకు నమ్మకం పెరిగి డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ త్వరగా నిర్మాణం అయ్యేందుకు సహకరిస్తారన్నారు. కోహెడ వైపు వెళ్లే మెయిన్ కెనాల్ నిర్మాణంలో ఉన్న నాలుగు వరుసల జాతీయ రహదారిని క్రాస్ చేసే ప్రాంతాన్ని ముందస్తుగా నేషనల్ హైవే వారికి తెలియజేయాలన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు కింద కవర్ కాని హుస్నాబాద్ నియోజకవర్గంలోని గ్రామాలకు, దేవాదుల, రంగనాయకసాగర్‌ల ద్వారా సాగునిరందించేందుకు ప్రణాళికలు తయారు చేయాలన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు ఏరియా పర్యాటకరంగ అభివృద్ధికి చాలా అనువైన ప్రాంతమన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు ఏరియాలో ప్రభుత్వ భూములను గుర్తించి నివేదిక అందజేయాలన్నారు. అదేవిధంగా హుస్నాబాద్ ప్రాంతం నుంచి ఇతర ప్రాంతాలకు సరఫరా చేసేలా మత్స్య సంపదను అభివృద్ధి పరిచేలా చర్యలు తీసుకోవాలని జిల్లా మత్స్యశాఖ అధికారి మల్లేశంను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ శ్రీనివాసరెడ్డి, ఇరిగేషన్ ఇఎన్‌సి కరీంనగర్ శంకర్, హుస్నాబాద్ ఆర్డిఓ రామ్మూర్తి, సిద్దిపేట ఆర్డీవో సదానందం, హుస్నాబాద్ ఇరిగేషన్ డివిజన్ ఈఈ 3 ఈ రాములు, ఇఇ డివిజన్ 4 రమేష్, డిఇ లు, సంబంధిత మండలాల తహశీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

తండ్రికి తలకొరివి పెట్టిన కూతురు

నవతెలంగాణ-మర్కుక్

తండ్రికి తలకొరివి పట్టిన కూతురును చూచి పలువురు కంట తడి పెట్టిన సంఘట చేబర్తి గ్రామంలో చోటు చేసుకుంది. మండల పరిధిలోని చేబర్తి గ్రామానికి చెందిన చాట్లపల్లి మల్లేశం(56) అనారోగ్యంతో మృతి చెందాడు. కడు పేదరికంలో పుట్టిన మల్లేశం శుక్రవారం రాత్రి తనువు చాలించడంతో కొడుకు లేకపోవడంతో పెద్ద కూతురు తలకొరివి పెట్టింది. ఇది చూచిన గ్రామ ప్రజలు కన్నీటి పరవంతమయ్యారు. .



నవతెలంగాణ
2
సంగారెడ్డి
ఆదివారం | 23 జూన్ 2024 | www.navatelangana.com

అధికారులతో కార్పొరేటర్ సమీక్ష



నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురం డివిజన్లో ఉన్న అభివృద్ధి పనులపై అధికారులతో వార్డు కార్యాలయంలో కార్పొరేటర్ పుష్ప నగేష్ శనివారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఇంజనీరింగ్ డీఈ నరేందర్, ఏఈ ప్రభు, ఎలక్ట్రికల్ ఏఈ లిఖిత, ఎలక్ట్రిసిటీ సిబ్బందితో కలిసి సండే మార్కెట్ బస్సు రూట్, హిందూ స్మశాన వాటిక నుంచి మైనారిటీ శ్మశానవాటిక వరకు సెంటర్ డివైడర్‌తో కూడిన సెంటర్ లైటింగ్ కొరకు సమీక్ష నిర్వహించారు. లైబ్రరి నుంచి ఈఎస్ఐ రోడ్ వరకు రోడ్, డివైడర్, లైటింగ్ ఏర్పాటుచేసి ముఖద్వారం అందంగా తయారు చేయాలని అధికారులను కోరారు. అనంతరం రోడ్ వెడల్పు చేసే ప్రాంతాన్ని అధికారులతో కలిసి సందర్శించారు. అలాగే డివిషన్లో ఉన్న అన్ని కాలనీల్లో స్ట్రీట్ లైట్స్ కొరత ఉందని.. వాటి వల్ల రోడ్లన్నీ రాత్రిపూట చీకటిమయం అవుతున్నాయని.. కాబట్టి సుమారు 300 లైట్‌లు కావాలని కార్పొరేటర్ అధికారులను అడిగారు.

నీటిలో మునిగి యువకుడు మృతి

నవతెలంగాణ-మునిపల్లి



ప్రమాదవశత్తు నీటిలో ముగిని ఓ యువకుడు మృతి చెందిన ఘటన మక్తక్యాసారం గ్రామంలో శనివారం జరిగింది. ఏఎస్ఐ ఏసయ్య తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మక్తక్యాసారం గ్రామానికి చెందిన మద్దూరు కుమార్(23) వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నాడు. శనివారం నాడు ఏరువాక పండు సందర్భంగా ఎడ్లు కడిగేందుకు సింగూరు బ్యాంక్ వాటర్ వద్దకు వెళ్లాడు. ఎడ్లను కడిగి బయటకు వచ్చే క్రమంలో ప్రమాదశావత్తు అందులోనే పడిపోయాడు. అయితే ఆయనకు ఈత రాకపోవడంతో మృతి చెందినట్టు ఏఎస్ఐ తెలిపారు. కాగా మృతదేహం కోసం గాలింపు చర్యలు చేపట్టి గజ ఈతగాళ్లతో బయటకు తీశారు. మృతుని అన్న రాకేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ ఏసయ్య తెలిపారు.

మహిళలకు మగ్గం వర్క్‌లో ఉచిత శిక్షణ

నవతెలంగాణ-సంగారెడ్డి

స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం సంగారెడ్డిలో నెలరోజుల పాటు గ్రామీణ మహిళలకు మగ్గం వర్క్‌లో ఉచిత శిక్షణ నిర్వహిస్తున్నట్టు ఎస్‌బీఆర్ఎస్ ఈటీఐ డైరెక్టర్ వంగా రాజేంద్ర ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జులై 1 నుంచి ఈ ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభం అవుతాయ న్నారు. మెదక్, సంగారెడ్డి జిల్లాలకు చెందిన మహిళల(18 నుంచి 45 ఏండ్ల లోపు)కు ఉచిత భోజనం, ఉచిత వసతితో ఉచితంగా శిక్షణ, ఉచిత మగ్గం వర్క్ టూల్‌కిట్ ఇవ్వనున్నట్లు తెలియజేసారు.ఇందుకోసం రేషన్ కార్డ్, ఆధార్ కార్డ్, పదో తరగతి మెమో జిరాక్స్‌లు, నాలుగు పాస్పోర్ట్ సైజ్ ఫొటోలు, బ్యాంక్ అకౌం ట్ వివరాలు తీసుకురావాలన్నారు. ఈనెల 29 దరఖాస్తులకు చివరి తేదీ అన్నా రు.పూర్తి వివరాలకు 9704446956, 9490129839ను సంప్రదించాలన్నారు.



సీసీరోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్

నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురం పట్టణంలోని శ్రీనివాస్ నగర్ కాలనీ సండే మార్కెట్ వద్ద రూపాయలు 40 లక్షలతో వేస్తున్న సిసి రోడ్డు పనులను శనివారం కార్పొరేటర్ పుష్ప నగేష్ అధికారులు, స్థానికులతో కలిసి పరిశీలించారు. కాంట్రాక్టర్లు పనుల పట్ల ఉదాసీనంగా వ్యవహరించకుండా నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని అన్నారు. కాంట్రాక్టర్లు చేస్తున్న పనులను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి పనులు పూర్తి చేయాలని కోరారు.



రాష్ట్ర టీయూడబ్ల్యూజే ఐజేయు ఉపాధ్యక్షుడికి సన్మానం

నవతెలంగాణ-సంగారెడ్డి

టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన ఎంఏకె ఫైజల్‌ను సంగారెడ్డిలోని ఐబిలో టీయూడబ్ల్యూజే జిల్లా నాయకులు, సీనియర్ జర్నలిస్టులు శనివారం ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జూన్ 19న ఖమ్మంలో టీయూడబ్ల్యూ రాష్ట్ర మహాసభను విజయవంతంగా ముగించుకోవడం జరిగిందని.. ఈ మహాసభలో జర్నలిస్టుల సమస్యలపై చర్చించి పది తీర్మానాలను ఆమోదం తెలపడం జరిగిందన్నారు. తన మీద నమ్మకంతో రాష్ట్ర ఉపాధ్యక్ష పదవి ఇచ్చిన మీడియా అకాడమీ చైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి, టీయూడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ, అమర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలోని జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సీనియర్ జర్నలిస్టులు ఖాలిక్ హుస్సేన్, మసూద్ ఖాన్, మహమ్మద్ ఆరిఫ్, శ్రీనివాస్, మురళి,శేఖర్, మహమ్మద్ సిద్ధిఖ్, మతిన్, అన్వర్, షౌకత్, నరహరి, పవన్, సంతోష్ , అక్మల్, షేక్ ఆరిఫ్, సాయిఆమెర్, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.



కేవీపీఎస్ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కేవీపీఎస్)సంగారెడ్డి ఉద్యమ చైతన్య శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కోరుతూ సంగారెడ్డి సుందరయ్య భవన్‌లో శనివారం కరపత్రం విడుదల చేశారు.ఈ సందర్భంగా కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్ మాట్లాడుతూ.. జులై 6, 7తేదీల్లో సంఘం గ్రామ, మండల ముఖ్య కార్యకర్తలకు శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. శిక్షణా తరగతులల్లో పాల్గొనే కార్యకర్తలకు చట్టలపై అవగాహన కల్పిస్తారన్నారు. రాజ్యాంగం రక్షణ కొరకు, రిజర్వేషన్లు అమలు కోసం పోరాటాలు చేస్తామన్నారు. ప్రభుత్వం వెంటనే ఎస్సీ కార్పొరేషన్ బకాయి రుణాలు ఇవ్వాలని, డిస్టిక్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ నుంచి రావాల్సిన రుణాలు కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి పి. అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు శివ కుమార్, రాజు జిల్లా కమిటీ సభ్యులు ప్రభాకర్, చంద్రశేఖర్, దత్తు తదితరులు పాల్గొన్నారు.



గ్యాస్ వాడకంపై అవగాహన

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండల కేంద్రంలోని న్యాల్‌కల్ ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు శ్రీ గురు ఇండియన్ గ్యాస్ ఆధ్వర్యంలో గ్యాస్ వాడకంపై తగు జాగ్రత్తలు, అవగాహన కల్పించారు. గ్యాస్ వాడకంలో లీకేజ్ రాకుండా చూసుకోవాలన్నారు. పాఠశాల హెచ్ఎం ఇంద్రసేనారెడ్డి, గ్యాస్ మేనేజర్ కుమార్ విద్యార్థులు ఉన్నారు.

మాదక ద్రవ్యాల నియంత్రణకు చర్యలు

- గంజాయి సాగు, రవాణా జరగకుండా నిఘా ఏర్పాటు చేయాలి
- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు
- మాదక ద్రవ్యాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్ష



నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్‌క్రాంతి వల్లూరు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఐసీసీ సముదాయం జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై పోలీస్ శాఖ, అబ్కారీశాఖతో కలిసి సంబంధిత అధికారులతో కలెక్టర్ శనివారం సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు జిల్లా కలెక్టర్, ఎస్పీ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేసినట్టు చెప్పారు. యువత చెడు అలవాట్ల వైపు ఆకర్షితులైతే వచ్చే నష్టాలు, కుటుంబంలో తల్లిదండ్రులు, కుటుంబీకులు పొందే దుఃఖం వివరిస్తూ చెడు అలవాట్లకు మొదటి నుంచి దూరంగా ఉండేలా విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. నేటి యువత రేపటి భావిభారత పౌరులని, వారిలో కొంతమంది డ్రగ్స్‌కు ఆకర్షితులైతే దేశ భవిష్యత్తు నాశనం అవుతుందన్నారు. దాన్ని గుర్తించి డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాలపై అవగాహన పెంచుకొని దూరంగా ఉండాలని సూచించారు. జిల్లాలో డ్రగ్స్‌తో పాటు, గుట్కా, గంజాయి, మాదక ద్రవ్యాలు, సిగరెట్ మొదలగు చెడు అలవాట్లకు సైతం దూరంగా చేయాలన్నారు, చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బ తింటుందని, ఆలోచనా విధానం, ఆలోచనా శక్తి నశిస్తాయన్నారు. భావితరాలు మాదక ద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా వారికి సమాజంలో మంచి, చెడు తెలియజేయాలన్నారు. జిల్లాలో గంజాయి సాగు, రవాణా జరగకుండా కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. విద్యాలయాలకు దూరంలో మద్యం షాపులు ఉండాలని, బెల్ట్ షాపులపై కంప్లైంట్ వస్తే మూసి వేయించి వారిపై చర్యలు తీసుకోవాలని.. స్కూల్‌కు దగ్గర ఉన్న కిరాణా, పాన్ షాపులను తనిఖీ చేయాలన్నారు. అక్కడ సిగరెట్, పొగాకు విక్రయించకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలో మాదక ద్రవ్యాల వాడకం ఉన్న పిలలను బాధితులుగా పరిగణించి వారికి అవసరమైన కౌన్సిలింగ్ అందించాలన్నారు. దాని కోసం జిల్లాలో అందుబాటులో ఉన్న సైకాలాజిస్ట్ సేవలను విస్తృతంగా వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఉన్న విద్యా సంస్థల్లో విద్యార్థుల అలవాట్లను కళాశాలల యాజమాన్యం పరిశీలించాలని, మాదకద్రవ్యాల వాడకం వల్ల వచ్చే నష్టాలను వివరించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో అవసరమైన ప్రదేశాల్లో అవగాహన కార్యక్రమాలను పోలీస్ భాగస్వామ్యంతో ఏర్పాటు చేయాలని, మాదక ద్రవ్యాల నియంత్రణ చట్టం, జువైనల్ యాక్ట్ గురించి అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సంజీవరావు, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారి నవీన్ చంద్ర , జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ గాయత్రీదేవి, మహిళా శిశు సంక్షేమాధి కారిణీ వసంత కుమారి, జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు, పోలీస్ అధికారులు, ప్రభుత్వ ప్రయివేటు కళాశాలల ప్రిన్సపల్స్ , కలెక్టరేట్ సి సెక్షన్ పర్యవేక్షకులు ఆనంద్ రావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



నిమ్జ్ భూ బాధితులకు న్యాయం చేయాలి

నవతెలంగాణ-ఝరాసంగం

నిమ్జ్ ప్రాజెక్టులో భూములు కోల్పోయిన అసైన్మెంట్ భూ బాధితులకు న్యాయం చేయాలని మండల పరిధిలోని ఎల్గోయి, బర్దిపూర్, చిలేపల్లితాండా, న్యాల్కల్ మండలంలోని రుక్మాపూర్ గ్రామ భూ బాధితులు శనివారం జహీరాబాద్ నిమ్జ్ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. గతంలో అసైన్మెంట్ భూమికి వివిధ రకాలుగా పరిహారం చెల్లించడం వల్ల కొందరు రైతులు కోర్టును ఆశ్రయించారు. ప్రస్తుతం కోర్టుకు వెళ్ళిన వారికి మాత్రమే పట్టాతో సమానంగా పరిహారం అందజేస్తున్నారని.. కోర్టుకు వెళ్లని రైతులకు కూడా నష్టపరిహారం చెల్లించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మెన్ వీర్ శెట్టి, నాయకులు వేణుగోపాల్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.



బాధ్యతగా మొక్కలను పెంచాలి

నవతెలంగాణ-కొండాపూర్

ఉపాధి హామీ ద్వారా పచ్చదనం కోసం నాటిన మొక్కలను పెంచడంలో సిబ్బంది బాధ్యతగా వ్యవహరించాలని ఎంపీడీవో జ్యోతిలక్ష్మి అన్నారు. మండలంలోని కేంద్రంలోని హరిదాస్పూర్ గ్రామాన్ని శనివారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకు న్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. సిబ్బంది మొక్కల పెంపకంలో అన్ని జాగ్రత్తలు తీసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. నర్సరీలో అన్ని రకాల మొక్కలను నాటాలన్నారు. ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ, ఎంపిఓ వీరప్ప, ఈసీ, టిఏ,పిఎస్, పిల్ల ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

జాడ లేని వాన

- మొలకెత్తని పత్తి విత్తనం
- మొలకెత్తినా.. ఎండకు వాడుతున్న మొలకలు
- వాన కోసం రైతన్న ఎదురు చూపులు.

నవతెలంగాణ-మునిపల్లి

ఇరవై రోజులు గడుస్తున్నా వానజాడ కానరావడం లేదు. ఇప్పటికే పత్తి విత్తనాలు నాటి.. వాన కోసం ఎదురు చూస్తున్న రైతన్న ఆశలు రోజురోజుకూ సన్నగిల్లుతున్నాయి. మొదటి వానకు కొందరు రైతులు పత్తి విత్తనాలు నాటగా.. మొలకెత్తిన ఆ కొన్ని కూడా ఎండలకు వాడిపోతున్నాయి. అప్పులు తెచ్చి పెట్టుబడి పెడితే.. వర్షాల్లేక తీవ్ర నష్టం వాటిల్లుతున్నదని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రోజైనా వర్షం పడకపోదా అని ఆశగా ఎదురుచూస్తున్నారు.

మండలంలో 38 వేల ఎకరాల సాగు భూమి ఉన్నది. అందులో 35.425 ఎకరాల్లో రైతులు పత్తి పంటను సాగు చేశారు. మిగిలిన 3వేల ఎకరాల్లో ఇతర పంటలు సాగు చేశారు. అయితే ముందస్తుగానే దుక్కులు సిద్ధం చేసు కున్న రైతన్నలు.. మొదటి వాన పడగానే చాలా వరకు పత్తి విత్తనాలు నాటారు. అయితే ఒకటి రెండు చిరు జల్లులు మినహా మళ్లీ వర్షాలు రాకపోవడంతో.. రైతన్నల్లో ఆందోళన మొదలైంది. ఇప్పటికే అక్కడక్కడ మొలకెత్తిన విత్తనాలు కూడా ఎండలకు వాడు ముఖం పడుతున్నాయి. చాలా వరకు విత్తనాలు ఇంకా మొలకెత్తలేదు. దాంతో ఆ విత్తనాలు అన్ని పాడైపోయి ఉంటాయని.. మళ్లీ పెట్టాల్సి వస్తుందని రైతులు భయపడుతున్నారు. ఇప్పటికే అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టామని.. మళ్లీ పెట్టుబడి ఎక్కడి నుంచి తేవాలని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



పది ఎకరాల్లో విత్తనాలు పెట్టిన..



నేను పది ఎకరాల్లో పత్తి విత్తనాలు నాటాను. అవి పాడైపోయి ఉంటాయి. మళ్లీ విత్తనాలు నాటాల్సిందే. దాంతో వేల రూపాయల నష్టం జరుగుతుంది.

– సంగమేష్, కల్లపల్లి రైతు

విత్తనాలు మళ్లీ నాటుకోవాలి



నేను ఐదు ఎకరాల్లో విత్తనాలు పెట్టాను. అవి విత్తనాలు పాడైపోయాయి. దీంతో వాటిని తొలగించి మళ్లీ విత్తనాలు పెట్టాలి. మరోసారి పెట్టుబడి అంటే.. మాకు తలకు మించిన భారం అవుతుంది.

-గడ్డమీది శ్రీశైలం, రైతు

కౌలు రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

- వారికి గుర్తింపు కార్డులు, రుణాలు ఇవ్వాలి
- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గొల్లపల్లి జయరాజు



నవతెలంగాణ-సంగారెడ్డి

కౌలు రైతులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ కౌలు రైతుల సంఘం రాష్ట్ర గొల్లపల్లి జయరాజు డిమాండ్ చేశారు. సంగారెడ్డి కేకే భవన్‌లో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రతీ అరగంటకు ఒక రైతు ఆత్మహత్య చేసుకుంటున్నారని, మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత లక్షా 67 వేల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందులో 60 శాతం మంది కౌలు రైతులేనని తెలిపారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ కౌలు రైతులను గుర్తిస్తామని, పంట బీమా ఇస్తామని వాగ్దానం చేసి వాటిని అమలు చేయకుండా మీనమేషాలు లెక్కిస్తోందన్నారు. ఆంధ్రప్రదేశ్లో గత ప్రభుత్వం కౌలుదారులను గుర్తించి కార్డులు ఇచ్చి ఎకరాకు రూ.7500 ఖాతాల్లో జమ చేసిందన్నారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు, రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సంగారెడ్డి జిల్లా లో కౌలు రైతుల రోజురోజుకూ పెరుగుతున్నారన్నారు. వారి సమస్యలను మాత్రం ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబించిన బీజేపీకి ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పారన్నారు. రైతాంగ పోరాటాలు జరిగిన రాష్ట్రాల్లో ఎన్నికల్లో బీజేపీకి ఎదురు దెబ్బ తగిలిందని, 20 శాతం ఓట్లను కోల్పోయిందన్నారు. ఆ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని న్యాయమైన హక్కుల సాధన కోసం కౌలు రైతులు సంఘటితంగా పోరాడి హక్కులను సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు కే.రాజయ్య, నర్సింహరెడ్డి, వ్యకాస జిల్లా కార్యదర్శి యం.నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి నియోజకవర్గ పరిధిలోని పంచాయితీరాజ్, ఇరిగేషన్, ఆర్అండ్‌బీ అధికారులతో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ శనివారం సంగారెడ్డిలోని తన క్యాంపు కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని నాలుగు మండలాల నిధులు.. మంజూరైన పనుల వివరాలు, వాటి పనుల స్థాయిని సంబంధిత శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలోని రోడ్లు, పెండింగ్ పనులపై చర్చించి పెండింగ్‌లో ఉన్న పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. పసల్వాది మంజీరా బ్రిడ్జి వద్ద చెక్ డ్యాం నిర్మాణ పనులపై చర్చించారు. పెండింగ్ పనులు ఉంటే వెంటనే పూర్తి చేయాలన్నారు. నియోజక వర్గంలోని చెక్ డ్యాములు.. గంగకత్వ లైనింగ్ పనులు, నక్కవాగుపై చెక్‌డ్యాంలు, మల్కాపూర్ పెద్ద చెరువుపై వానకాలం దృష్టిలో ఉంచుకొని మరమ్మతులు చేయాలని సూచించారు. ఎఫ్‌టీఎల్ పరిధిలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టకుండా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని పట్టణంలోని నారాయణరెడ్డికాలనీ, నీటి ముంపుకు గురికాకుండా చూడాలని.. దూదిభాయ్, మసానికుంట చెరు వులకు ఇబ్బందులు రాకుండా ముందుగానే అప్రమత్తంగా ఉండాలన్నారు. సింగూర్ రైట్ కెనాల్‌ను పెద్దాపూర్ వరకు పొడిగించాలని సంబంధిత శాఖ అధికారులను ఎమ్మెల్యే కోరారు. నియోజకవర్గంలో మొత్తం 21 బస్తీ దవఖానాలు మంజూరు కాగా అందులో ఆరు బస్తీ దవఖానాల పనులు ప్రారంభం అయ్యాయని.. మరో ఐదు బస్తి దావఖానాల కోసం స్థలం చూస్తున్నట్టు ఎమ్మెల్యేకు అధికారులు వివరిం చారు. సంగారెడ్డి ఐబి నుంచి బైపాస్ బసవేశ్వర విగ్రహం వరకు ఫోర్‌లైన్‌రోడ్, రాజంపేట రోడ్డు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాసాల బుచ్చిరెడ్డి, డిప్యూటి ఈఈపీఆర్ దీపక్, డిప్యూటి డీఈ బాల గణేష్, డిప్యూటి ఆర్అండ్‌బి రవీందర్, శశాంక్, కొండల్ రెడ్డి, జీవి శ్రీనివాస్, విఠల్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ ఆదేశించినా.. అధికారులు పట్టించుకోవడం లేదు



నవతెలంగాణ-సంగారెడ్డి

ధరణి భూ సమస్యలు త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించినా.. మండల స్థాయిలో రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాణిక్ మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లాలో ధరణి భూ సమస్యల పరిష్కారం కోసం రైతులు దరఖాస్తు చేసుకుని ఏండ్లు గడుస్తున్నా.. పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. ఈ ప్రభుత్వమైనా సమస్యలు పరిష్కరిస్తదనుకున్న రైతుల ఆశలు అడియాశలు అవుతున్నాయన్నారు. పటాన్చెరువు, సంగారెడ్డి, ఆందోల్ జహీరాబాద్, నారాయణఖేడ్ నియోజకవర్గాల్లోని మండలాల్లో రెవెన్యూ అధికారులు మాత్రం రైతుల సమస్యలను పట్టించుకున్న పాపాన పోవట్లేదన్నారు. కలెక్టర్ పలుమార్లు ఆదేశించినా.. మండల స్థాయిలో అధికారులు నిమ్మకునీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ధరణి భూ సమస్యలు పరిష్కారం పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కేవీపీఎస్ జిల్లా నాయకులు చంద్రశేఖర్, శ్రీకాంత్, అశోక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల దాహార్తిని తీర్చేందుకే బోరుబావి

- ఎంపీటీసీ సభ్యురాలు సంగీత

నవతెలంగాణ-ఝరాసంగం

మంచినీటి దాహార్తి నుంచి ప్రజలను విముక్తి చేసేందుకే మంచినీటి బావులను తవ్విస్తున్నామని ఎల్గోయి గ్రామ ఎంపీటీసీ సభ్యులు సంగీత గుండప్ప అన్నారు. మండల పరిధిలోని ఎల్గోయి గ్రామంలోని ఎస్సీ కాలనీలో రూ.2 లక్షల ఎంపీటీసీ నిధులతో శనివారం బోరుబావిని తవ్వించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలో నిరంతరం ప్రజలతో ఉంటూ ప్రజల సమస్యలను తీర్చడమే లక్ష్యంగా తనవంతుగా పనిచేస్తున్నానని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో గ్రామాన్ని మరింతగా అభివృద్ధి చేసేందుకు శాయ శక్తుల కృషి చేస్తానని తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. అందుకు గ్రామస్తులందరూ సహకరించాలని కోరారు. బోరు బావిలో నీరు రావడం వల్ల కాలనీవాసులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మెన్ వీరిశెట్టి, గ్రామస్తులు శంకర్, రాములు, అంజద్, అజీజ్, బాబు మియా, ఖయ్యూం, సాబేర్, బసవరాజ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



కన్నుల పండుగ్గా ఏరువాక



నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని ఆయా గ్రామాల్లో ఏరువాక పౌర్ణమిని శనివారం ఘనంగా నిర్వహించారు. రైతులు ఎడ్లను సుందరంగా అలంకరించి.. వాటికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎడ్లను బండ్లకు కట్టి గ్రామ పురవీధుల గుండా ఆటపాటలతో ఊరేగింపుగా పండుగ వాతావరణంలో వెళ్లారు. ఈ కార్యక్రమమంలో గ్రామస్తులు, పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



కొండాపూర్ : మండల కేంద్రంలోని గంగారం గ్రామంలో ఏరువాక ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆనవాయితీగా పశువులకు, అలంకరణ చేసి, ఎద్దుల బండి ఊరేగింపుతో ఏరువాక పౌర్ణమి ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, గ్రామ పెద్దలు,యువకులు పాల్గొన్నారు.

నిబంధనలను ఉల్లంఘిస్తున్న స్కూల్‌పై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట పట్టణంలోని రావూస్ పాఠశాల ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిసున్నదని.. వెంటేనే ఆ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి అనిల్ డిమాండ్ చేశారు. ఈ మేరకు డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో సదాశివపేట ఎంఈఓ శంకర్‌కు శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్ మాట్లాడుతూ.. రావుస్ పాఠశాల ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ విచ్చలవిడిగా ఫీజుల వసూళ్లకు పాల్పడుతున్నదని ఆరోపించారు. అమాయక మధ్యతరగతి తల్లిదండ్రులను, విద్యార్థులను మోసం చేస్తున్నదన్నారు. వేలాది రూపాయల ఫీజులు, పుస్తకాలు, బట్టలు వంటి వస్తు వులను అధిక ధరలకు బలవంతంగా కొనాలని హుకుం జారీ చేస్తున్నదన్నారు. అడ్మిషన్ చేసుకునే సమయంలో విద్యార్థుల పేర్లను తప్పుగా నమోదు చేస్తూ వేరే ప్రభుత్వ పాఠశాలలకు వెళ్తామంటే టీసీలు బోనాఫైడ్‌లు ఇవ్వ కుండా.. ఆన్‌లైన్‌లో పేర్లను ఎక్కించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. వెంటనే ఆ స్కూలు యజమాన్యం పై చర్యలు తీసుకొని విద్యార్థులకు టీసీలు ఇప్పించాలని ఎంఈఓను కోరారు. అలాగే జీవో నెంబర్ ఒకటికి విరుద్ధంగా నడుస్తున్న యజమాన్యం పై చట్టపకారం చర్యలు తీసుకోవాలన్నారు. ఒకే స్కూలుకు అనుమతి ఉంటే రెండు పాఠశాలలను ఏ విధంగా కొనసాగిస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు రక్షణ లేకుండా బహుళ అంతస్తుల్లో విద్యాబోధన కొనసాగించడం నిబంధనలకు విరుద్ధ మన్నారు. కాబట్టి వెంటనే పాఠశాలపై చర్యలు తీసుకోవాల న్నారు. లేనియెడల డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వ హిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నాయకులు శివ, విద్యార్థి తండ్రి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు ఉధృతిని గమనించాలి

ఏడీఏ వసంత సుగుణ ఏవో హరిప్రసాద్

నవతెలంగాణ-చేగుంట



మొక్కజొన్న పంటలో వచ్చే కత్తెర పురుగు ఉధృతిని ప్రతి రైతు గమనించాలని, రామాయంపేట ఏడీఏ వసంత సుగుణ అన్నారు. చేగుంట మండలంలోని మక్కరాజిపేట గ్రామంలో శనివారం రైతులు వేసిన మొక్కజొన్న పంటను రామాయంపేట ఏడీఏ వసంత సుగుణ, మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్‌తో కలిసి పరిశీలించారు. వారు మాట్లాడుతూ మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు ఉధృతి గమనించడం జరిగిందని తెలిపారు. దీని నివారణకు క్లోరంత్ర నిలిప్రోల్ 0.4 మి.లీ. లేదా ఇమామెక్టిన్ బెంజోయెట్ 0.4 గ్రా. లీటర్ నీటికి కలిపి మొక్క సుడిలో పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి హరి ప్రసాద్ గారు, ఏఈఓ మాధవి, రైతులు పాల్గొన్నారు.

మినీ గురుకులాల్లో అడ్మిషన్లకు దరఖాస్తులకు గడువు పెంపు

రీజినల్ కో ఆర్డినేటర్ టి.సంపత్ కుమార్

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్



జిల్లాలోని కౌడిపల్లి, మెదక్ గిరిజన సంక్షేమ మినీ గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ గడువు జులై ఒకటి వరకు పెంచినట్లు ఆ సంస్థ ప్రాంతీయ సమన్వయకర్త సంపత్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒకటవ తరగతిలో కొత్త అడ్మిషన్లు, రెండవ తరగతి నుంచి 5వ తరగతి వరకు పరిమిత సంఖ్యలో గల ఖాళీల కోసం సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులను సంప్రదించాలని సూచించారు. మెదక్, కౌడిపల్లి మండలాలకు చెందిన గిరిజన బాలికలు జనన, కుల, ఆదాయ, స్టడీ సర్టిఫికెట్లు తీసుకొని ఆయా పాఠశాలల్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. సీబీఎస్ ఈ విధానంలో విద్యా బోధన ఉంటుందని, ఈ చక్కటి అవకాశాన్ని అందరూ సద్వినియోగపర్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

మిషన్ భగీరథ నల్లా కనెక్షన్‌లపై సర్వే పూర్తి చేయాలి

- క్షేత్రస్థాయిలో సర్వే విధానాన్ని ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షణ చేయాలి
- మిషన్ భగీరథ ఇంటింటా సర్వే పై
- ఎంపీడీవోలు, ఎం.పీ ఓ మిషన్ భగీరథ
- అధికారులతో గూగుల్ మీట్ ద్వారా సమీక్షించిన కలెక్టర్

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్



జిల్లాలోని మిషన్ భగీరథ నల్లా కనెక్షన్‌లపై ఇంటింటి సర్వేలో వేగం పెంచి సకాలంలో పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి మెదక్ జిల్లా మిషన్ భగీరథ. నల్లా కనెక్షన్ల పై ఇంటింటా సర్వే నిర్వహణ తీరును సంబంధిత అధికారులతో గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నిర్వహిస్తున్న మిషన్ భగీరథ నల్లాల సర్వే మండలాల వారిగా ప్రణాళిక బద్ధంగా ఈ సర్వే అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికీ తాగునీరు ప్రతి ఇంటికి అందాలనే లక్ష్యంతో ప్రభుత్వ ఆదేశాలు కలవని. తాగు సరఫరా లేని ఆవాసాలు, ప్రాంతాలు, ఎద్దడి ఉన్న గ్రామాలను గుర్తించి సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఇంటింటి సర్వేను ప్రారంభించిందని దీన్ని క్షేత్రస్థాయిలో నిర్దేశిత గడువు తేదీలోగా పూర్తిచేసే దిశగా బాధ్యతగా పనిచేయాలన్నారు. ఈ గూగుల్ మీట్‌లో జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, సంబంధిత ఎంపీడీవోలు, ఎంపిఓలు, మిషన్ భగీరథ అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు శనివారం రెడ్డిపల్లి మాజీ ఉపసర్పంచ్ అశోక్ గౌడ్ సహకారంతో సుమారు 600ల బ్యాగులను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఉపసర్పంచ్ అశోక్ గౌడు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు ట్రాక్టర్ దగ్ధం

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్



ప్రమాదవశాత్తు ట్రాక్టర్ పూర్తిగా దగ్ధం అయిన సంఘటన హవేలి ఘనపూర్ శివారులో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు స్కూల్ తండాకు చెందిన మోహన్ శుక్రవారం శివారులో ఉన్న తన పొలం వద్ద పొలం దున్ని ట్రాక్టర్ అక్కడే పెట్టి వెళ్లిపోయాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్‌కు నిప్పు అంటుకుంది. గమనించిన కుటుంబ సభ్యులు మంటలు అదుపు చేసేందుకు ప్రయత్నించగా పూర్తిగా దగ్ధమైంది. అగ్ని మాపక సిబ్బంది వచ్చి మంటలు ఆర్పేందుకు యత్నించారు. అప్పటికే ట్రాక్టర్ పూర్తిగా దగ్ధం అయ్యింది. ట్రాక్టర్ విలువ సుమారు రూ.8 లక్షలు ఉంటుందని, తన కుటుంబానికి అదే జీవనాధారామని వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వం బాధితుని ఆదుకోవాలని పలువురు కోరారు.

బాధితుడిని పరామర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-చేగుంట



చేగుంట పట్టణ కేంద్రంలోని మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మంచి కట్ల శ్రీనివాస్ తండ్రి సుదర్శన్ అనారోగ్యంతో హైదరాబాద్ ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొంది డిశ్చార్జి అయి ఇంటికి వచ్చారు. విషయం తెలుసుకున్న దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి శనివారం సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మంచికట్ల శ్రీనివాస్ నివాసంలో తన తండ్రి సుదర్శన్‌ను పరామర్శించారు. తన ఆరోగ్య పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. తమ కుటుంబానికి ఎల్లవేళలా తమ సహకారం ఉంటుందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కోమండ్ల నారాయణరెడ్డి, జిల్లా నాయకులు రంగయ్య గారి రాజిరెడ్డి, నాయకులు రాజగోపాల్, నార్సింగ్ జడ్పిటిసి కృష్ణారెడ్డి, చేగుంట జడ్పిటిసి శ్రీనివాస్, మాజీ సర్పంచులు, పట్టణ అధ్యక్షులు ఎర్ర యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

లారీ ఆటో ఢీ, ఐదుగురికి గాయాలు

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్



ప్రమాదవశత్తు మెదక్ బోధన్ ప్రధాన రహదారి శాలిపేట్ మూలమలుపు వద్ద లారీ ఆటో ఢీ ఒకరి పరిస్థితి విషమం ఐదుగురికి గాయాలైన సంఘటన శనివారం చోటుచేసుకుంది. మండలంలోని శాలిపేట్ శివారులోని మెదక్ బోధన్ ప్రధాన రహదారిపై వద్ద అతివేగంతో వస్తున్న ఆటో లారీని ఢీకొట్టడంతో ఒకరి పరిస్థితి విషమం కాగా అయిదుగురు గాయాలైనాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మెదక్ నుంచి బోధన్ వెళ్లే లారీకి ఆటో నాగిరెడ్డిపేట్ నుంచి అతి వేగంతో రావడం గమనించిన లారీ డ్రైవర్ తప్పించబోయే సమయానికి లారీ పల్టీ కొట్టింది. క్లీనర్ గాయాల పాలు గాక, స్థానికులు ఇచ్చిన సమాచారం తెలుసుకున్న హవేలీ ఘనపూర్ పోలీసులు స్పందించి మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి క్షతగాత్రులను తరలించారు. ప్రమాద ఘటనపై ఎస్ఐ ఆనంద్ గౌడ్ వివరణ కోరగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

నవతెలంగాణ - నార్సింగి



నార్సింగి నుంచి నర్సంపల్లి వెళ్ళే దారిలో విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ఈ నెల 5 న రాత్రి ట్రాక్టర్ ద్విచక్ర వాహనం ఢీ కొట్టగా వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం హైదరాబాద్ లోని గాంధీ కి తరలించగా చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందాడు. నార్సింగి ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 5న రాత్రి నర్సంపల్లి గ్రామానికి చెందిన పైతిరి అంజయ్య (45) రామాయంపేట లో తన స్వంత పని ముగించుకుని ద్విచక్ర వాహనం పై స్వగ్రామానికి వెళుతుండగా నార్సింగి నుంచి నర్సంపల్లి వెళ్ళే దారిలో విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో కాస్లాపూర్ గ్రామ నివాసి గణేష్ యాదవ్ కు చెందిన ట్రాక్టర్ ను ట్రాక్టర్ డ్రైవర్ అతి వేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ ఎదురుగా వస్తున్న అంజయ్య ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టగా అంజయ్య తీవ్రంగా గాయపడ్డాడు. తీవ్రంగా గాయపడిన అంజయ్య ను చికిత్స నిమిత్తం హైదరాబాద్ లోని గాంధీ ఆసుపత్రి కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్ తెలిపారు.

రుణమాఫిపై రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయం హర్షణీయం

మెదక్ జిల్లా కిసాన్ సెల్ సంఘం అధ్యక్షులు పబ్బతి ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ-మెదక్ టౌన్



తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో నవంబర్ నెలలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని చెప్పి, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీల పథకాల అమలులో భాగంగా తెలంగాణ రైతాంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం తీపికబురు చెప్పిందని మెదక్ జిల్లా కిసాన్ సెల్ సంఘం అధ్యక్షులు పబ్బతి ప్రభాకర్ రెడ్డి అన్నారు. శనివారం మెదక్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు కాకముందే బీఆర్ఎస్, బిజెపి పార్టీలు ఆరు గ్యారెంటీలు అమలు కాలేదని విమర్శించడం సిగ్గుచేటన్నారు. ఎన్నికల కోడ్ ఉన్నప్పటికి బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు కనీసం ఎన్నికల కోడ్ ఉందని కూడా తెలువని దుస్థితిలో వారున్నారని ఆయన విమర్శించారు. పదేండ్లు అధికారంలో ఉండి రైతులకు అన్ని రకాలుగా ఆదుకుంటామని ప్రగల్భాలు పలికిన బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్లుగా రైతులకు రుణమాఫి చేయలేరని ఆయన విమర్శంచారు. కేంద్రంలో ఉన్న బీజేపీ పార్టీ పదేండ్లుగా స్వామినాథన్ కమిటీ ఇచ్చిన నివేధికను అమలు చేయడంలో విఫలం అయ్యారని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీని విమర్శించే వాలు ఒల్లుదగ్గర పెట్టుకోని విమర్శించాలని ఆయన హెచ్చరించారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఏదైతే ఎన్నికల్లో హామిలు ఇచ్చిందో అవన్నింటిని తూచతప్పకుండా అమలు చేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అనంతరం రైతు రుణమాఫిపై రాష్ట్ర క్యాబినేట్ ఆమోదం తెలుపడంతో ఏఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్ చార్జ్ మంత్రివర్యులు కొండా సురేఖ, జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహ్మా, నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్‌లకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు, పాపన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గోవింద్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హఫీజ్ మోల్సాబ్, కిషన్ గౌడ్, సిద్ధిరాములు గౌడ్, అశోక్ రెడ్డి, దాయర రవితో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఏకకాల రుణమాఫీతో రైతుల సంతోషం

నవతెలంగాణ-తూప్రాన్



ఏకకాల రుణమాఫీతో రైతులకు సంతోషం రైతుల పక్షాన కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బుడ్డ భాగ్యరాజ్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నిన్నటి రోజున క్యాబినెట్ సమావేశంలో రైతులకు పంట రుణాలను 2 లక్షల రుణమాఫీ ప్రకటన చేసినందుకు మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడ్డ భాగ్యరాజ్, తెలంగాణ రైతులందరూ తరపున, మెదక్ జిల్లా, సిద్దిపేట జిల్లా రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వాలు మాటలకే పరిమితమై రైతులను నిలువు దోపిడి చేసినట్లుగా వ్యవహరించారు గత ప్రభుత్వము మాఫీ చేస్తామని మాఫీ చేస్తామని అనడం వలన రైతులు బ్యాంకులకు వెళ్లలేక అప్పుల ఊబిలో కూరుకుపోయిన సంఘటనలు చూశాము. అటువంటి పరిస్థితులు ఈ ప్రభుత్వంలో రావని ఆశిస్తున్నామన్నారు. కావున ఏకకాలంలో ఎలాంటి కొర్రీలు పెట్టకుండా సాగు చేసినటువంటి రైతులకు పంట రుణాలను మాఫీ చేసి తెలంగాణ రైతులను ఆదుకోవాలని సిద్దిపేట జిల్లా పక్షాన కోరుతున్నాము అలాగే రైతు భరోసా కూడా వాస్తవముగా సాగు చేసినటువంటి రైతులకు ఐదు నుంచి పది ఎకరాల వరకు పరిమితి విధించి రైతు భరోసా కల్పించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గరిగే నర్సింగరావు, డాక్టర్ అప్సర్, వెంకటరెడ్డి, దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీసీ కుల గణన చేపట్టాలి

- బీసీ నాయకుల వినతి

నవతెలంగాణ-మెదక్ టౌన్



బీసీ కులాల గణన చేపట్టి స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించి ఎన్నికలు నిర్వహించాలని బీసీ నాయకులు మెదక్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో రెవిన్యూ కలెక్టర్ వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. ఆరు నెలల లోపు బీసీ కులాల గణన చేపట్టి స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని పీసీసీ అధ్యక్షులు హోదాలో రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చి ఆరు నెలలు ముగుస్తున్నా బీసీ కులాల గణన, చేపట్టకపోగా, సకాలంలో నిర్వహించాల్సిన సర్పంచ్ ఎన్నికలను వాయిదా వేయడం వల్ల గ్రామాలలో అభివృద్ధి కుంటుపడుతుందని రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణయాదవ్ అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఒకే రోజులో సకలజనుల సర్వే నిర్వహించి సబండావర్గాల ప్రజల సంపూర్ణ సమాచారాన్ని సేకరించిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వారం గడువు లోపల రాష్ట్రంలోని బీసీకులాల జనాభా గణనతో పాటు, అన్ని సామాజిక వర్గాలకు చెందిన కులాల జనాభా గణన సంపూర్ణంగా చేపట్టి, జనాభా దామాషా ప్రకారం అన్ని సామాజిక వర్గాల ప్రజలకు రిజర్వేషన్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే బీసీలను రాజకీయంగా అణచి వేయడానికే బీసీ కులాల గణన చేపట్టకుండా ఆలస్యం చేస్తుందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే బీసీ కులాలగణన చేపట్టి, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించి సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని, లేని యెడల బీసీ సేన ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సేనజిల్లా కన్వినర్ శేఖర్, గొడుగు నర్సిములు, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరా గాంధీ స్టేడియంలో ఉచిత ఫుట్బాల్ క్రీడా శిక్షణ

- జిల్లా యువజన క్రీడల అధికారి నాగరాజు

నవతెలంగాణ-మెదక్ టౌన్



మెదక్ ఫుట్బాల్ అకాడమీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఫుట్బాల్ క్రీడాకారుడు పీకే బెనర్జీ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆల్ ఇండియా ఫుట్బాల్ ఫెడరేషన్ (ఏ.ఐ.ఎఫ్.ఎఫ్) గ్రాస్ రూట్ డెవలప్మెంట్ డే కార్యక్రమాన్ని శనివారం ఇందిరాగాంధీ అవుట్డోర్ స్టేడియంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా 11 నుంచి 13 సం.ల లోపు బాలికలకు, 14 నుంచి16 సం.లలోపు బాలికలకు, 40 సం.లు పైబడి (వెటరన్స్)ఉన్న పురుషులకు పోటీలు నిర్వహించడం జరిగింది. వివిధ పాఠశాలల నుంచి మొత్తం 150 మంది బాలికలు 40 మంది పురుషులు ఈ పోటీలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా యువజన, క్రీడల అధికారి నాగరాజు హాజరై మాట్లాడుతూ ప్రతిరోజు స్టేడియంలో ఉచితంగా ఫుట్బాల్ క్రీడలో శిక్షణ ఇస్తున్నామని ఈ అవకాశాన్ని మెదక్ పట్టణ జిల్లా వాసులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ పీకే బెనర్జీ మన భారత దేశం తరపున ఫుట్బాల్ క్రీడలో ఒలంపిక్స్ ఆడిన మొట్ట మొదటి వ్యక్తి ఫుట్బాల్ జట్టుకు క్యాప్టెనగా, కోచ్‌గా సేవలందించారన్నారు. అంతర్జాతీయ ఫుట్బాల్ క్రీడల్లో మన దేశం తరపున 55 మ్యాచ్‌లు ఆడి 16 గోల్స్ కొట్టిన గొప్ప వ్యక్తి అని, 1961లో ఆయనకు అర్జున అవార్డుతో పాటు 1990 లో భారతదేశ అత్యున్నత పురస్కారం పద్మ శ్రీ అవార్డు కూడా వరించిందని తెలిపారు. అనంతరం గెలిచిన జట్లకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గోపాల్ గౌడ్, రామచందర్, బాలకృష్ణ, శిక్షకులు ప్రకాష్, భాగ్యమ్మ మెదక్ ఫుట్బాల్ అకాడమీ అధ్యక్ష కార్యదర్శులు వంశీ, వినయ్ సభ్యులు ప్రశాంత్ మున్నా, రిజ్వాన్ పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆలయ వార్షికోత్సవం

- ప్రత్యేక పూజలు చేసిన దుబ్బాక
- ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ-చేగుంట



చేగుంటలో శ్రీ కన్యకా పరమేశ్వరి 19వ వార్షికోత్సవ వేడుకలు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్నారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తుడుపు నూరి నాగేష్ ఆధ్వర్యంలో 19వ వార్షికోత్సవ ఉత్సవాలు కొనసాగుతున్నాయి, శనివారం దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి శ్రీ కన్యకా పరమేశ్వరి ఉత్సవాలకు హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రెండవ రోజు అమ్మవారికి పంచామృతంతో అభిషేకం, ఏకరుద్ర అభిషేకము, అలంకరణ, ప్రత్యేక పూజలు, నివేదితన, సామూహిక కుంకుమార్చన, ఒడిబియాల సమర్పణ, ప్రసాదం, అమ్మవారికి ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డికి ఆర్యవైశ్య సంఘం నాయకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. వారు మాట్లాడుతూ చేగుంట పట్టణ ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని, పాడిపంట, ఆయురారోగ్యాలతో, ప్రజలందరూ బాగుండాలని, అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కోమండ్ల నారాయణరెడ్డి, చేగుంట పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తుడుపునూరి నగేష్, మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మంచికట్ల శ్రీనివాస్, ఎంపిటిసి అయిత వెంకటలక్ష్మి రఘురాములు, జిల్లా అధ్యక్షులు రంగయ్య గారి రాజిరెడ్డి, సుభాష్ రెడ్డి, నాయిని రాజగోపాల్, జడ్పిటిసి బాణాపురం కృష్ణారెడ్డి, తిగుళ్ల వేణుగోపాల్ శర్మ, ఆలయ కమిటీ సభ్యులు హనుమయ్య రాములు, చంద్రమౌళి, నాగభూషణం, బాలేష్, వేణు, సురేష్, ఈశ్వరయ్య, నాగలింగం, నర్సింలు, చందు, శంకర్, మహేష్, రమణ, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

కబ్జాకు గురైన డుబల్ బెడ్‌రూంల సంప్‌ను కాపాడాలి

- సర్వేనెంబర్ 330లో మాజీ మిలిటెంట్‌కు వేరే ప్రత్యామ్నాయ స్థలం ఏర్పాటు చేయాలి
- దుబ్బాక ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసిన సీఐటీయు జిల్లా అధ్యక్షురాలు బాలమణి

నవతెలంగాణ-చేగుంట



చేగుంట మండల కేంద్రంలోని సీఎంఆర్ కాలనీలో ఆనాడు దివంగిత ఎమ్మెల్యే, మాజీ మంత్రివర్యులు, చెరుకు ముత్యం రెడ్డి డెవలపింగ్ కోసం 330 సర్వే నెంబర్లో భూమిని ఏర్పాటు చేశారు. అక్కడ ప్రభుత్వ కళాశాలలతో పాటు వివిధ కార్యాలయాలను కూడా ఏర్పాటుచేసి డెవలప్ చేశారు. అందులో డబుల్ బెడ్ రూమ్‌ల నిర్మాణాలు కూడా చేపట్టారు. దాని పక్కనే సంపును కూడా ఏర్పాటు చేశారు. అయితే ఇదిలాఉండగా ఓ మాజీ మిలిటెంట్ తమకు ప్రభుత్వ భూమి ఇక్కడే కేటాయించిందని మాడల్ పాఠశాల అండ్ కాలేజ్ ఎదురుగా, డబల్ బెడ్ రూమ్ ఇళ్ల సంపుతోపాటు చుట్టు ప్రహరీ గోడ పెట్టి కబ్జాలో ఉన్నాడు, అతనికి ఒక్క ఎకరం 20 గుంటలు ఇవ్వగా అంతకంటే ఎక్కువ కబ్జాలో ఉండి ప్రభుత్వం కట్టించిన డబల్ బెడ్ రూమ్ ఇళ్ల పక్క పొంటి సంప్‌ను కబ్జా చేసాడనీ, అతనికి ఇదే సర్వే నెంబర్‌లో వేరే చోటు స్థలం కల్పించాలని, విద్యార్థులు ఆడుకునే చోటు, పేదలు ఉండబోయే నివాస స్థలంని మెదక్ జిల్లా సీఐటీయు జిల్లా అధ్యక్షురాలు భాలమని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఆ మాజీ బుల్లెట్ ను ఎక్కువ భూమి కబ్జా చేసావని ఎవరైనా ప్రజా ప్రతినిధులు అడిగితే తమకు ఇతర నాయకుల అండ ఉన్నదని బెదిరిస్తూ, ప్రతి ఒక్కరికి లాయర్ నోటీసులు పంపిస్తున్నాడని, ఇది సరైనది కాదని వారికి విన్నవించారు. ఈ స్థలాలు పాఠశాల విద్యార్థులకు, నిరుపేదల కుటుంబాలకు సంబంధించిన స్థలం కాబట్టి ఆ మాజీ మిలటెంట్కు వేరే ప్రత్యామ్నాయ స్థలం చూపించి, ఈ ప్రస్తుత స్థలాన్ని పాఠశాల విద్యార్థులకు, డబల్ బెడ్ రూమ్‌ల సంపు, నిరుపేదలు ఉండే ఆ స్థలాన్ని కాపాడాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కోమండ్ల నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మంచి కట్ల శ్రీనివాస్, వైశ్యుల సంఘం అధ్యక్షులు నాగేష్, నార్సింగ్ జెడ్పిటిసి బానపురం కృష్ణారెడ్డి, జిల్లా నాయకులు రంగయ్య గారి రాజిరెడ్డి, చేగుంట పట్టణ అధ్యక్షులు ఎర్ర యాదగిరి, నాయకులు సుభాష్ రెడ్డి, నాయిని రాజగోపాల్, మాజీ సర్పంచులు దూర గోల్ల రాములు, నెల్లూరు, ఎంపీటీసీ తదితరులు పాల్గొన్నారు.

నీట్ పరీక్ష లీకేజీపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

- ఎస్ఎఫ్ఐ మెదక్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అజయ్ కుమార్

నవతెలంగాణ-మెదక్ టౌన్



నీట్ పరీక్ష లీకేజీ పై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి దోషులను కచ్చితంగా కఠినంగా శిక్షించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో నీట్ పరీక్షలు లీకేజీకి వ్యతిరేకంగా మెదక్ రామదాసు చౌరస్తా ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అజయ్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించాల్సిన నీట్ పరీక్ష లీకేజీ పై తక్షణమే నరేంద్ర మోడీ ప్రభుత్వం స్పందించి నిందితుల పైన కఠినమైనటువంటి చర్యలు తీసుకోవాలన్నారు. నీట్ పరీక్ష రద్దుచేసి మళ్లీ నిర్వహించాలన్నారు. దేశ భవిష్యత్తుతో, యువకుల, నిరుద్యోగుల జీవితాలతో మోడీ చలగాటమాడడం సరికాదన్నారు. దేశ భవిష్యత్తు తీర్చిదిద్దే విద్యార్థుల పరీక్షలలో ఎన్‌టిఏ (నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ) నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైన పద్ధతి కాదన్నారు. బీజేపీ అధికారంలో ఉన్నటువంటి రాష్ట్రాల్లోనే ఎందుకు పేపర్ లీకేజీలు అవుతావని వారు సందర్భంగా ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా పరీక్ష కన్నా ఒక్క రోజు ముందే బీహార్, గుజరాత్, హర్యానా రాష్ట్రాలలో ఒక్కొక్క విద్యార్థి దగ్గర 10 లక్షల రూపాయల డబ్బులు తీసుకొని పేపర్ల లీకేజ్ చేయడం అంటే పూర్తిగా కేంద్ర ప్రభుత్వం కనుసన్నలనే ఈ వ్యవహారం అంతా జరిగిందనీ అనిపిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ విధంగా వ్యవహరించడం వల్ల 24 లక్షల మంది విద్యార్థులు జీవితాలు అగమ్య గోచరంగా మారాయని మళ్లీ నీట్ ఎగ్జామ్ రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నిర్వహించి ఆయా విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల విద్యార్థుల నిరుద్యోగులను ఐక్యం చేసి పార్లమెంటు ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టౌన్ బాధ్యులు కార్తీక్, శివ, కార్తీక్, నవీన్ తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ దుకాణాల తనిఖీ

- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ-చేగుంట



మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ వెంకటరమణ ఫర్టిలైజర్ దుకాణాలను శనివారం దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి తనిఖీ చేశారు. ఫర్టిలైజర్ దుకాణాలలో రికార్డులను తనిఖీ చేసి, ప్రొప్రైటర్‌ను విత్తనాల నిల్వ విషయం, ఈ వర్షాకాల సీజన్లో రైతులు ఎవరి విత్తనాలను వాడుతున్నారో, వారికి సకాలంలో ఎరువులు అందుతున్నాయని, కల్తీ విత్తనాలు ఏమైనా సరఫరా చేస్తున్నారని, అధిక ధరలకు విక్రయిస్తున్నారా అని ఆరా తీశారు. ప్రతి ఒక్క ఫర్టిలైజర్ దుకాణాల యజమానులు రైతులకు ఇబ్బందులు కలగకుండా సకాలంలో విత్తనాలు అవి నాణ్యమైనవిగా ఉండాలని, అలాగే ఎరువు బస్తాలు టైంకు అందేలా చూడాలని, ప్రతి ఒక్కరూ రైతులకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కోమండ్ల నారాయణరెడ్డి, జిల్లా అధ్యక్షులు రంగయ్య గారు రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మంచి కట్ల శ్రీనివాస్, జడ్పిటిసిలు కృష్ణారెడ్డి, శ్రీనివాస్, నాయకులు రాజగోపాల్, పట్టణ అధ్యక్షులు ఎర్ర యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కొండ సురేఖను కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-నర్సాపూర్



హైదరాబాద్ లోని తెలంగాణ సచివాలయంలో దేవాదాయ శాఖ, పర్యావరణ అటవీశాఖ, మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖను శనివారం మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డిలు కలిశారు. ఈ సందర్భంగా నర్సాపూర్ నియోజకవర్గంలోని వివిధ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని, మంత్రి కొండ సురేఖను కోరినట్లు అందుకు ఆమె సానుకూలంగా స్పందించారని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాజిరెడ్డిలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆంజనేయులు, దుర్గా రెడ్డిలు ఉన్నారు.

సింగరేణి సిరిని కాపాడండి

- బీఆర్ఎస్ పార్టీ నాయకులు



నవతెలంగాణ-గజ్వేల్

రాష్ట్రానికి సింగరేణి సిరి వంటిదని, దీన్ని కాపాడాల్సిన బాధ్యత పార్లమెంటు సభ్యులపై ఉందని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత కళ్యాణ్ కార్ నర్సింగరావు అన్నారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సింగరేణిని అమ్మే ప్రయత్నం చేస్తుందన్నారు. దేశ సంపదను ఇతరులకు తాకట్టు పెట్టొద్దని ఆయన సూచించారు. తెలంగాణ రాష్ట్ర కరెంట్ కష్టాలను తీర్చే వరప్రధాయిని సింగరేణి అని తెలుసుకోవాలన్నారు. పార్లమెంటులో అధికార పార్టీని నిలదీసి సింగరేణి కాపాడుకోవాలని ఆయన కోరారు. పార్లమెంటు సభ్యులుగా ముఖ్యంగా తెలంగాణ ప్రాంతానికి చెందిన ఎంపీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో ఏనాడూ కూడా టెండర్లు పిలవలేదని ఇప్పుడు బొగ్గు గనులను వేలం వేయటానికి ప్రయత్నం చేస్తుందన్నారు. బీజేపీ ఎంపీలు తెలంగాణ ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేయాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఉమర్, మల్లేశం, నవాజ్, నాగరాజుగౌడ్, బాకీ స్వామి తదితరులున్నారు.

పార్టీని వీడేది ద్రోహులే

- అవకాశవాదుల్ని సహించేది లేదు
- ఎంపీపీ



నవతెలంగాణ- దుబ్బాక

మాజీ సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకున్నారని..పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు పార్టీని వీడేది ద్రోహులే అని కొత్త పుష్పలత కిషన్ రెడ్డి ధ్వజమెత్తారు. ఇలాంటి అవకాశవాదుల్ని తెలంగాణా సమాజం సహించబోదన్నారు. శనివారం దుబ్బాకలో ఆమె మాట్లాడారు. మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లోకి చేరడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు.పోచారం శ్రీనివాస్ రెడ్డిని గౌరవప్రదమైన అసెంబ్లీ స్పీకర్ హెూదాలో కూర్చోబెట్టింది కేసీఆర్ అని గుర్తు చేశారు. కష్టాల్లో ఉన్నప్పుడు పోచారం పార్టీ మారడం తన ఊసరవెల్లి నైజాన్ని ప్రదర్శించాడని ఎద్దేవా చేశారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని ఇలాంటి అవకాశవాదులకు త్వరలోనే గట్టి గుణపాఠం చెప్తారని హెచ్చరించారు.

పేదలకు వైద్యం అందించడానికి వైద్య శిబిరాలు



నవతెలంగాణ-కొండపాక

గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు వైద్య సేవలు అందించడం కోసం క్షేత్రస్థాయిలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్టు సిద్దిపేట ప్రభుత్వ మెడికల్ కాలేజ్ డైరెక్టర్ విమల థామస్ అన్నారు. కొండపాక మండలం మర్పడగలో శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ మంచాల అనసూయ కనకరాములు తాసిల్దార్ దిలీప్ నాయక్ పాల్గొని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మెడికల్ కాలేజ్ డైరెక్టర్ విమల థామస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందించే ఉచిత మందులను వైద్య పరీక్షలను చేరాలనే ముఖ్య ఉద్దేశంతోనే గ్రామాలలో క్యాంపులు నిర్వహిస్తున్నామన్నారు. మర్పడగ గ్రామాన్ని సిద్దిపేట మెడికల్ కాలేజ్ విద్యార్థులచే దత్తత తీసుకొని ఆరోగ్య పరీక్షలు అందేలా చూస్తున్నామన్నారు. ఉచిత వైద్య శిబిరాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.సిద్దిపేట వైద్య కళాశాల తరపున ప్రతి సంవత్సరం ఒక్కో గ్రామాన్ని దత్తత తీసుకుంటూ వైద్య సేవలు అందిస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఆంజనేయులు, రాజిరెడ్డి, కొండపాక పిహెచ్ సి వైద్యులు శ్రీధర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .ఈ సందర్భంగా వైద్యులు గ్రామస్తులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

రైతు రుణమాఫీపై క్యాబినెట్ మీటింగ్‌లో రెండు లక్షల రుణమాఫీ ఆమోదం పొందినందుకు శనివారం హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు పంచామృతం, పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు రైతులకు రుణమాఫీ చేస్తామని ఐదు సంవత్సరాలు కాలయాపన చేశాయన్నారు. రైతుల రుణమాఫీపై కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిన ప్రకారం ఆగస్టు 15 లోపు రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ చేసే విధంగా విధివిధానాలను రూపొందించారన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ నాయకులు లింగమూర్తి, హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బంక చందు, హుస్నాబాద్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిత్తారి పద్మ , జిల్లా ప్రధాన కార్యదర్శి చిత్తారి రవీందర్, మున్సిపల్ కౌన్సిలర్స్ వల్లపు రాజు, భూక్య సరోజన, పున్న సది లావణ్య, వేన్న రాజు తదితరులు పాల్గొన్నారు.

మాకు న్యాయం చేయండి

- గోడు వెళ్లబోసుకున్న మల్లన్న సాగర్ ముంపు గ్రామం లక్ష్మాపూర్ వాసులు



నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ ఆర్ అండ్ ఆర్ కాలనీ మల్లన్న సాగర్ ముంపు గ్రామం లక్ష్మాపూర్ గ్రామస్థులకు పూర్తిగా అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం లక్ష్మాపూర్ గ్రామస్థులు మాట్లాడుతూ గత ప్రభుత్వం మల్లన్న సాగర్ నిర్మాణం సమయంలో తమకు అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చి ఇప్పటి వరకు గ్రామంలో కొంత మందికి నష్ట పరిహారం రాలేదని, మల్లన్న సాగర్ ముంపు గ్రామాల ప్రజలు పునరావాసం కోసం డబల్ బెడ్ రూం లలో నివాసం ఉంటున్న వారిని గజ్వేల్‌కి చెందిన కొంత మంది డబల్ బెడ్ రూం లాటరీలో తమ పేరు వచ్చింది, మీరు వెంటనే డబల్ బెడ్ రూం ఖాళీ చేయాలని గొడవలకు వస్తున్నారని ఇంట్లో వృద్ధులు భయభ్రాంతులకు గురవుతున్నారని, తమకు రావాల్సిన నష్ట పరిహారం ఇస్తే మేము డబల్ బెడ్ రూం ఖాళీ చేయడానికి ఎలాంటి అడ్డంకి చెప్పమని గత ప్రభుత్వం మమ్మల్ని నట్టేట ముంచారని, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మల్లన్న సాగర్ ముంపు గ్రామాలను ఆదుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, కనకరాజు, నవీన్ కుమార్, మల్లేశం, విజయ్, రాజు, కృష్ణ, కర్ణాకర్, నరేష్, పర్శరాములు, కాలనీ వాసులు పాలొగొన్నారు.

శ్రీ చైతన్య గుర్తింపును రద్దు చేయాలి

- అసంపూర్తి భవనంలో తరగతులు



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట కేంద్రంలో షిఫ్టింగ్ పర్మిషన్ లేకుండా, నిర్మాణం జరుగుతున్న భవనంలో తరగతులు నిర్వహిస్తున్న శ్రీ చైతన్య విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వేల్పుల ప్రసన్న కుమార్ అధికారులను డిమాండ్ చేశారు. శనివారం మండల ఏంఈఓ యాదవరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ చైతన్య విద్యా సంస్థలు పూర్తిగా నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నాయని, షిఫ్టింగ్ పర్మిషన్ లేకున్నా కూడా పాఠశాలలను వేరే భవనాలకు బదిలీ చేస్తూ, నూతనంగా నిర్మాణం అవుతున్న భవనాల్లో క్లాస్‌లు నిర్వహిస్తున్నారని, 4 అంతస్తుల భవనంలో కింది 2 అంతస్తుల్లో తరగతులు మరియు హాస్టల్ నిర్వహిస్తున్నారని అన్నారు. మీద 2 అంతస్తులు నిర్మాణం జరుగుతుందని, అనుకోకుండా ఏదైనా ప్రమాదం జరిగి విద్యార్థులకు నష్టం జరిగితే ఎవరు బాధ్యులని ప్రశ్నించారు. వేల సంఖ్యలో అడ్మిషన్లు తీసుకుని, కనీస సదుపాయాలు కల్పించడం లేదని, ఇరుకు ఇరుకు గదులలో విద్యా బోధన చేస్తున్నారని, విద్యార్థులు ఆడుకోవడానికి కనీసం ఆటస్థలము కూడా లేకుండా వ్యవహరిస్తున్నారని, వెంటనే విద్యా శాఖ అధికారులు పర్యవేక్షణ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు చట్ల సమ్మయ్య, బాణోత్ నవీన్, సిద్దుల సుమన్ లు పాల్గొన్నారు.

హిందూ వాహిని జిల్లా అధ్యక్షుడిగా బస్వరాజు సత్యం



నవతెలంగాణ-సిద్దిపేట

హిందూ వాహిని తెలంగాణ రాష్ట్ర సంఘటక్ యాదిరెడ్డి ఆధ్వర్యంలో శనివారం సిద్దిపేట జిల్లా హిందూ వాహిని నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా బస్వరాజు సత్యం, ప్రధాన కార్యదర్శులుగా బండి కిరణ్ కుమార్, పన్యాల మహేందర్ రెడ్డి, పూదరి వెంకటేష్ ఎన్నికయ్యారు. వీరితో పాటు వివిధ వింగులకు ప్రముఖులు,సహ ప్రముఖులను నియమించారు. విధి ప్రముఖ్‌గా బొడ్డు ప్రదీప్ కుమార్, సహ ప్రముఖ్‌గా మధుసూదన్ రెడ్డి, గోనె అశోక్ బత్తిని రవి ప్రసాద్, సంపర్ ప్రముఖ్ గా దండ వేణి రాజు, సహ ప్రముఖ్‌గా వంగ శివా రెడ్డి రవీందర్, సమాచార సేకరణ ప్రముఖ్‌గా తిప్పర్తి నాగార్జున్, సహ ప్రముఖ్‌గా ఎల్లగొని నరేష్, శేషు, భాస్కర్, ప్రచార ప్రముఖ్‌గా మంద బాలయ్య, సహ ప్రముఖ్‌గా చల్లారం రమేష్ రెడ్డి, చల్ల శ్రీనివాస్, ఉపాధ్యాయ ప్రముఖ్‌గా యాంసాని వెంకట రాజేష్ కుమార్, సహ ప్రముఖ్‌గా పుల్లూరు రవి, వర్కోలు పరుశరాములు, క్యాటం బాలకృష్ణ ,వేల్పుల రవీందర్, నాగరాజు, మహిళా ప్రముఖ్‌గా భారతి, సహ ప్రముఖ్‌గా ప్రవళిక పూజిత అక్షయ, యువ వాహిని ప్రముఖ్‌గా జిల్లా కనకరాజు, సహ ప్రముఖ్‌గా మిందె బాలు, ఇప్ప స్వామి, నిధి ప్రముఖ్‌గా భూంపల్లి పరశురాములు, సహ ప్రముఖ్‌గా కొర్తివాడ వీరేశం, ఆదేపు మహేష్, కార్యాలయ ప్రముఖ్‌గా దొడ్డ శ్రీకాంత్, సహ ప్రముఖ్‌గా కస్తూరి మల్లారెడ్డి, అందే నర్సింలులను నియమించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల శివాజీ, రాష్ట్ర బోధన సహప్రముఖ్ చల్ల బాల్ రెడ్డి, రాష్ట్ర సంపర్క సహ ప్రముఖ్ కస్తూరి భూమి రెడ్డి, రాష్ట్ర కార్యాలయ సహ ప్రముఖ్ ఆకుల ప్రశాంత్ పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ కళాశాలలో సర్టిఫికెట్‌ల పరిశీలన



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం రాజగోపాల్ పేట పాలిటెక్నిక్ కళాశాలలో ఇంజినీరింగ్ ప్రవేశం కోసం శనివారం సర్టిఫికేట్‌ల ప్రక్రియ ప్రారంభించినట్లు రాజగోపాల్ పేట ప్రిన్సిపాల్, కోఆర్డినేటర్ జి. సూర్యనారాయణ తెలిపారు. మొదటి రోజు 280 మంది హాజరయ్యారు. ఈ నెల 25 వరకు సర్టిఫికెట్ ల పరిశీలన కొనసాగుతోందన్నారు. కౌన్సెలింగ్ హాజరయ్యే విద్యార్థులు కళాశాలలో చేరేందుకు ముందుగా ఆప్షన్లు పెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నితిన్ పవార్, శ్రీనివాస్, రాజు, సంధ్యా రాణి, రాజమౌళి, శ్రీనివాస్ కవిత, జ్యోతి, స్వామి, బాలమణి తదితరులు పరిశీలించారు.

వాల్టా చట్టానికి తూట్లు

- వాల్టా చట్టాన్ని తుంగలో తొక్కుతున్న ఫారెస్ట్ అధికారులు
- మామూళ్ల మత్తులో అక్రమ కలప రవాణా
- దర్జాగా నడిరోడ్డుపై కలపను నింపుతున్న కలప వ్యాపారులు





నవతెలంగాణ-మిరుదొడ్డి

చెట్లను కాపాడాల్సిన అధికారులు పట్టింపు లేనట్లుగా ఉండడంతో అక్రమ కలప వ్యాపారులు భారీ వృక్షాలను నేలమట్టం చేస్తున్నారు. వాల్టా చట్టానికి తూట్లు పొడుస్తున్నా అధికారులు చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలంలో జోరుగా అక్రమ కలప వ్యాపారుల గొడ్డలిపెట్టుకు చెట్లు నేల కూలుతున్నాయి. రాత్రి అయిందంటే చాలు భారీ వృక్షాలను నరికివేసి లారీలలో యదేచ్ఛగా తరలిస్తున్నారు. పట్టించుకోవాల్సిన అటవీశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉండడంపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మామూళ్ల మత్తులో అధికారులు జోగడం ద్వారానే అక్రమ కలప వ్యాపారం మండలంలో మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉన్నతాధికారులు హరితహారం ద్వారా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు సహకరించాల్సింది పోయి, ఉన్నతాధికారులు మాత్రం కలప వ్యాపారతో చేతులు కలిపి వృక్షాలుగా పెరిగిన చెట్లను నరికి వేయడం సరికాదని ప్రజల నుంచి ఆరోపణలు వినిపిస్తున్నాయి. వర్షాలు పడక, వేసిన పంటలు పండకుండా రైతులు ఇబ్బంది పడుతుంటే, అధికారులు మామూళ్ల మత్తులోకి వెళ్లి వారి ఇష్టా రాజ్యాంగ కలప అక్రమ రవాణాకు సహకరిస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఇప్పటికైనా అటవీ శాఖ ఉన్నతాధికారులు స్పందించి అక్రమ కలప వ్యాపారానికి సహకరించే అధికారులతో పాటు కలప వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్ చేస్తున్నారు.

చెట్లను నరికివేస్తే చర్యలు తప్పవు

ఎంపిడిఓ గణేష్ రెడ్డి మిరుదొడ్డి

ఎవరైనా అనుమతులు లేకుండా చెట్లు నరికివేస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని, ప్రమాదంగా ఉన్న చెట్లను నరికి వేయాలంటే ఫారెస్ట్ అధికారులతో తప్పనిసరిగా అనుమతిని తీసుకొని ఆ చెట్లను తొలగించాలి. అనుమతులు లేకుండా ఎవరైనా చట్టం తొలగిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకొని కేసు నమోదు చేయడం జరుగుతుంది.

చెట్లు నరికితే పర్మిషన్ తప్పనిసరి

ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మల్లేశం

కలప వ్యాపారులు పర్మిషన్ లేకుండా చెట్లను నరికితే వారిపైన కేసు నమోదు చేయడం జరుగుతుంది. వాల్టా చట్టానికి వ్యతిరేకంగా ఎవరు నిబంధనలు ఉల్లంగించినా, వారిపై చట్టపరమైన చర్యలు తప్పవు.

జాడ లేని చినుకు

- సాగుకు రైతన్న వణుకు
- కొన్నిచోట్ల ముందు కురిసిన వర్షాలకు విత్తనాలు వేసిన రైతులు





నవ తెలంగాణ-గజ్వేల్

వర్షాకాలం సీజన్ ప్రారంభమై 21 రోజులు గడుస్తున్నా వర్షాల జాడ లేకపోవడంతో చినుకుపై రైతు చింతిస్తున్నారు. వర్షాకాలం ముందు కురిసిన కొంత వర్షానికి కొందరు రైతులు విత్తిన పత్తి విత్తనాలు భూమిలో మురిగిపోయే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్నారు. కొందరైతే తుప్పరి ఉపయోగించి విత్తనాలకు తడి తడుపుతున్నారు. కొన్నిచోట్ల పత్తి విత్తనాలు ఇప్పటికి మొలకెత్తలేకపోయాయి. దీంతో రైతులు నిత్యం ఉదయం సాయంత్రం ఆకాశం వైపు వర్షం కోసం ఎదురుచూస్తున్నారు. చాలా చోట్ల రైతులు మొక్కలకు నీళ్లు పోయడంతోపాటు తుప్పరిని ఏర్పాటు చేసి నీటిని అందిస్తున్నారు. వర్షాకాలం పంటల సాగుపై రైతులు వర్షాలు పడకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. సీజన్ ప్రారంభంలో మురిపించిన వర్షాలు ప్రస్తుతం కురవకపోవడంతో విత్తనాలు వేసిన రైతులతో పాటు విత్తనాలు వేసేందుకు సిద్ధంగా ఉన్న రైతు ఆకాశం వైపు చూస్తున్నారు. ఎప్పుడు వర్షాలు కురుస్తాయా అని ఎదురుచూస్తున్నారు. సిద్దిపేట జిల్లాలో గజ్వేల్, సిద్దిపేట, హుస్నాబాద్ డివిజన్ పరిధిలోని రైతులు వివిధ రకాల పంటలను సాగు లక్షల ఎకరాలలో సాగు చేస్తారని అధికారులు చెబుతున్నారు. జిల్లాలో రైతులు వర్షాకాలం ఎక్కువగా వరిని సాగు చేసేందుకు ఎక్కువగా ఆసక్తి చూపిస్తున్నారని అయితే పత్తి వైపే ఎక్కువ మంది రైతులు మొగ్గుచూపుతున్నట్లు సమాచారం. జిల్లాలో మూడు లక్షల ఎకరాల్లో వరి, 1.80 లక్షల ఎకరాల్లో పత్తి, 60 వేల ఎకరాల్లో మొక్కజొన్న, పదివేల ఎకరాల్లో కందులను సాగు చేస్తారని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. ఇప్పటివరకు జిల్లాలో 50% సైతం సాగు రైతులు చేయలేకపోయారని దీనికి వర్షాభావమే కారణమంటున్నారు. రైతులు బీటు పత్తి విత్తనాల్ని ఎక్కువగా వేస్తున్నారు. మార్కెట్లో రైతులకు సరిపడా విత్తనాలు అందుబాటులో ఉంచారు. గత ఏడాది పత్తి క్వింటాల్కు రూ 7020 వరకు ధర పలికింది. దీంతో మార్కెట్లో పత్తికి ధర పలుకుతుందని ఈసారి రైతులు పత్తి వైపు మరింత ఆసక్తి చూపినట్లు వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. జిన్నింగ్ మిల్లులు కూడా అనుకున్న స్థాయిలో ఉన్నాయి. గజ్వేల్ ,సిద్దిపేట, దుబ్బాక, హుస్నాబాద్ తదితర వ్యవసాయ సబ్ డివిజన్లో రైతుల పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. వేల రూపాయలు పెట్టి విత్తనాలు ఇంటి వద్ద తెచ్చి పెట్టుకున్నారు. వర్షాలు కురవగానే విత్తనాలు విత్తుదామని కానీ వర్షాలు కురవడం లేదు. కొన్ని ప్రాంతాలకే కొంతవరకు వర్షం కురిసిన అక్కడ విత్తనాలు విత్తినారు. అక్కడ కూడా వర్షాలు కురిస్తే మొలకెత్తే అవకాశం ఉందని రైతులు పేర్కొంటున్నారు. ఎకరాకు కావలసిన పత్తి విత్తనాలు, వరి , మొక్కజొన్న సీడ్స్ అనుకున్న స్థాయిలో ఇంకా చాలా చోట్ల అందడం లేదని విమర్శలు ఉన్నాయి. భారీ వర్షాలు కురిస్తే రైతులు మరిన్ని పత్తి విత్తనాలు విత్తే అవకాశం ఉంది. మొదటగా మోస్తారు వర్షాలకు పత్తి ,మొక్కజొన్న తదితర పంటలు సాగు చేస్తే ఇప్పుడు వర్షాలు రాకపోవడంతో ఎండిపోయే ప్రమాదం ఉంది. వాటిని తొలగించి రెండోసారి కూడా నాటేందుకు రైతులు సిద్ధమవుతున్నారు. మరోపక్క కాల్వలో సాగునీరు లేదు. అక్కడ నుంచి ఏమైనా పైపులు వేసుకొని పత్తి, మొక్కజొన్నకు నీటిని పట్టేందుకు రైతులు భావిస్తున్న కొండపోచమ్మ, మల్లన్న సాగర్ కాలువల్లో తగిన నీరు లేదు. రైతులు వర్షం పైన ఆధారపడి సాగు చేస్తున్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- ఎల్లారెడ్డిపేటలో పోలీసు కళా బృందంచే కనువిప్పు
- ఎస్ఐ బి. లింగం



నవతెలంగాణ-తొగుట

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి, బ్యాంకు ఆధార్ కార్డు వివరాలు గుర్తు తెలియని వ్యక్తులకు చెప్పవద్దని సూచించారు. శుక్రవారం రాత్రి తొగుట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్లారెడ్డిపేట గ్రామంలో పోలీసు కళాబృందం ప్రజలను చైతన్య పరిచే కను విప్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వాట్సప్‌కు వచ్చే మెసేజ్లు ఓపెన్ చేసి బ్లూ కలర్ వాటిపై క్లిక్ చేయవద్దన్నారు. అప్రమత్తంగా ఉంటే సైబర్ నేరం జరిగే అవకాశం ఉండదన్నారు. గుర్తు తెలియని వ్యక్తి తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో మాట్లాడితే వెంటనే ఫోన్ కట్ చేయాలని, ఆ నెంబరును బ్లాక్ చేయాల ని తెలిపారు. ఏదైనా సైబర్ నేరం జరిగితే టోల్ ఫ్రీ నెంబర్లు 1930 కాల్ చేయాలన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. గ్రామాలలో పట్టణాలలో ఎవరైనా అనుమానాస్పదంగా కనబడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి చట్టాన్ని చేతిలోకి తీసుకొని కొట్టడం లాంటి పనులు చేయవద్దన్నారు. పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం సంఘవిద్రోహశక్తులపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. నకిలీ విత్తనాలపై రైతులు అప్రమత్తం గా ఉండాలని, విడి విత్తనాలు కొనవద్దని, విత్తనా లు కొనేటప్పుడు తప్పకుండా రసీదు తీసుకోవాలని చెప్పారు. పోలీస్ కళా బృందం కనువిప్పు కార్యక్రమం ద్వారా మూఢనమ్మకాల పై, మద్యం తాగ డం వల్ల కలిగే నష్టాలు, కుటుంబ కలహాలు గురించి, పేకాట ఆడుట వలన కుటుంబంలో జరుగుతు న్న పరిణామాలను, వరకట్నం వలన జరుగుతున్న సంఘటనలు, ఈమధ్య జరుగుతున్న ఆత్మహత్యల గురించి వివరించారు. గ్రామంలో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నట్లు ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100, లేదా సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100 సమాచారం అందించాలన్నారు. వృద్ధులైన తల్లి దండ్రులను మంచిగా చూసుకోవాలన్నారు. డ్రైవింగ్ లైసెన్స్, షీ టీమ్స్ జరుగుతున్న సైబర్ నేరాల గురించి పాటల ద్వారా, సిడిల ద్వారా కళాబృందం సభ్యులు బాలు, రాజు, తిరుమల, తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం సభ్యులు శ్యాంసుందర్, కనకయ్య, బిక్షపతి, హరిప్రసాద్, ప్రకాష్, శైలజ పాటల, నాటకం రూపంలో ప్రజలను చైతన్య పరి చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, పోలీస్ సిబ్బంది తదితరు లు పాల్గొన్నారు.

అధిక ఫీజు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-నంగునూరు

సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలలో అధిక ఫీజు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు గోవిందారం రవి డిమాండ్ చేశారు. శనివారం నంగునూరు మండల కేంద్రంలో బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూనియర్ కాలేజీలు ప్రారంభమై 22 రోజులు కావస్తున్నా ఇప్పటివరకు విద్యార్థులకు ప్రభుత్వం పుస్తకాలు పంపిణీ చేయలేదన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన బీసీ, ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ హామీలు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పదవ తరగతి పాసైన విద్యార్థులందరికీ రూ.10 వేలు ఇస్తానని ఎన్నికల హామీల్లో చెప్పిన ప్రభుత్వం వెంటనే విద్యార్థులకు ఇవ్వాలని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు కావస్తున్నా ఇప్పటి వరకు విద్యాశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ వెంటనే అమలు చేయాలని పేర్కొన్నారు. జూనియర్ కాలేజీలలో పనిచేస్తున్న పనిచేస్తున్న గెస్ట్ ఫ్యాకల్టీలను రెగ్యూలరైజేషన్ చేయాలని బీఆర్ఎస్వీ పక్షాన ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్వీ నాయకులు భూక్య బిక్షపతి నాయక్, అప్పల శేఖర్ యాదవ్, మల్యాల నరేశ్, కాశ బోయిన సంపత్ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, నిమ్మ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అంటేనే రైతు ప్రభుత్వం

- మండల పార్టీ అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య.



నవతెలంగాణ-అక్కన్నపేట

కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతుల పార్టీ అని అక్కన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఐలయ్య అన్నారు. రెండు లక్షల రుణమాఫీపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయానికి కేబినెట్ ఆమోదం పొందడం సంతోషదాయకమన్నారు. ఈ సందర్భంగా శనివారం అక్కన్నపేట మండలంలోని అంబేద్కర్ కూడలి వద్ద సీఎం రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో పంట రుణమాఫీ హామీ ఎలాగైతే ఇచ్చారో, దానిని రేవంత్ రెడ్డి నెరవేర్చబోతున్నారని తెలిపారు. అంతేకాకుండా రాబోవు రోజుల్లో మరిన్ని పథకాలను కూడా కాంగ్రెస్ తీసుకువస్తుందన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ సారధ్యంలో రాబోవు రోజుల్లో హుస్నాబాద్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో అక్కన్నపేట మండల మాజీ సర్పంచ్ ముత్యాల సంజీవ్ రెడ్డి, గుడాటిపల్లి మాజీ సర్పంచ్ బద్దం రాజిరెడ్డి, పట్టణ అధ్యక్షులు చింతల మల్లారెడ్డి, కట్కూర్ సింగిల్విండో వైస్ చైర్మన్ ముకుంద రెడ్డి, మల్లంపల్లి మాజీ సర్పంచ్ తిరుపతి గౌడ్, వివిధ శాఖల అధ్యక్షులు చింతల బాలరాజు, ఎండీ అక్బర్ పాషా, పోశెట్టి, కారంటోతూ రవి, బంధారపు శ్రీనివాస్, యూత్ నాయకులు చొక్కం గణేష్, నకీర్తి మునిరాజ్, గుగులోతు రాజు నాయక్, కాశబోయిన రవి, పులికాశి రమేష్, బండారపు రాజయ్య, ఉల్లెంగుల రాజు, అశోక్, హనుమండ్ల రాజి రెడ్డి, ఏలేటి స్వామి రెడ్డి, పీరెళ్ల లింగమూర్తి, కుక్కల సంపత్, సూదుల సతీష్, రామయ్య, వెంకటయ్య, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేసిన ఉపాధ్యాయుడు



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల పట్టణం పెద్దమ్మ గడ్డలోని హైస్కూల్‌లో గణిత శాస్త్ర ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న రాకేష్ రెడ్డి శనివారం తన సొంత ఖర్చులతో అక్కడే ఉన్న మండల ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడు గుడ్ల బాబు ఆధ్వర్యంలో నోట్ బుక్స్, పెన్నులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు నాగమణి, ఉపాధ్యాయులు భాగ్యలక్ష్మి, శిరీష, ఎమ్మార్పీఎస్ నాయకులు భూమిగారి రాజేందర్, భాగ్య,విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-నంగునూరు

రుణమాఫీ పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం శనివారం నిర్వహించారు.తెలంగాణ కేబినెట్ సమావేశంలో రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ ఆమోదం పట్ల కాంగ్రెస్ నాయకులు కార్యక్రమం చేపట్టారు. నంగునూరు మండలం గట్ల మల్యాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలు చేపట్టారు. స్వీట్లు పంచి పెట్టారు. కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు గాండ్ల రమేశ్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు ద్యాగల రాజు, మాజీ సర్పంచులు తిప్పని రమేశ్, కర్ణ కంటి రవీంద్ర చారి, మాజీ ఎంపీటీసీ చెలిమిళ్ళ ఓజయ్య, నాయకులు మాటూరి మల్లేశం, మంగళారపు వెంకటేశ్, చామంతుల అశోక్, రాగుల మైసయ్య రైతులు వీరయ్య మల్లయ్య, రాజు, బీరయ్య పాల్గొన్నారు.

కుక్కల దాడిలో దుడ్డె మృతి



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం దర్గపల్లి గ్రామానికి చెందిన తొల్ల సంపత్ వ్యవసాయ పొలం వద్ద శనివారం తెల్లవారుజామున సంవత్సరం దుడ్డెను పది 10 కుక్కలు కలసి కొరికి చంపాయని గ్రామస్తులు తెలిపారు. గత పది నెలలు నుంచి కుక్కలు వీరవిహారం చేసి తమ గ్రామంలో సుమారు 35 లేగలు, దుడ్డెలను చంపాయాని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరారు.

ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాలి



నవతెలంగాణ-మద్దూరు

ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని మద్దూరు జెడ్పీటీసీ గిరి కొండల్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో గ్రామస్తులతో గ్రామసభ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు మూతపడితే అది ప్రజలకే నష్టమని ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను రక్షించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వంలో ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేయకపోవడంతో పాఠశాలలు దుర్భర స్థితికి చేరాయని, కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసి ప్రభుత్వ పాఠశాలను కాపాడుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బొప్ప కనకమ్మ నాగయ్య, మాజీ సర్పంచ్ జనార్ధన్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఎస్ఎంసి చైర్మన్లు, అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్‌ను కలిసిన బీజేపీ నాయకులు



నవతెలంగాణ-నంగునూరు

ఇటీవల నంగునూరు తహశీల్దార్‌గా బాధ్యతలను చేపట్టిన జి.సరిత ను శనివారం నంగునూరు మండల బీజేపీ నాయకులు మర్యాద పూర్వకం గా కలిశారు. ఇంతకు ముందు ఇక్కడ విధులు నిర్వహించిన ఆర్.అనిల్ కుమార్ బదిలీపై వెళ్ళారు. సరితను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు చౌడుచెర్ల వెంకట్రామిరెడ్డి, నాయకులు పేరాల తిరుపతి రావు, రజినీకర్ రెడ్డి, వేణు, సురేందర్ రెడ్డి, బూరుగు శ్రీనివాస్, కపిల్, యాదగిరి పాల్గొన్నారు.

ఈటెల రాజేందర్‌ను కలిసిన బీజేపీ నాయకులు



నవతెలంగాణ-సిద్దిపేట

మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్‌ను బీజేపీ సిద్దిపేట జిల్లా నాయకులు తొడుపు నూరి వెంకటేశం, ఇతర నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఈటెల రాజేందర్ 3 లక్షల ఓట్ల భారీ మెజార్టీతో ఎంపిగా విజయం సాధించగా, ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపి ఈటెల రాజేందర్ అన్న రానున్న రోజుల్లో కీలక స్థానంలో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సిద్దిపేట పట్టణ ఉపాధ్యక్షులు పుల్లయ్యగారి వెంకట్ గౌడ్, గుర్రం శ్రీనివాస్ రావ్ తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

• కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ధర్మయ్య



నవతెలంగాణ-కోహెడ

రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మంద ధర్మయ్య అన్నారు. శనివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రైతులు తీసుకున్న 2 లక్షల రుణాలను మాఫీ చెసేందుకు కేబినెట్‌లో నిర్ణయించడం హర్షనీయమన్నారు. రానున్న రోజులలో మరిన్ని ప్రజా సంక్షేమ పథకాలతో రాష్ట్రం ముందంజలో ఉండేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌లు తగు చర్యలు తీసుకుంటన్నారని సంతోషం వ్యక్తం చేశారు. రైతు రుణమాఫీతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసాలు

నవతెలంగాణ-వర్గల్



మండలంలోని గిర్మాపూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో 31 మంది విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ప్రైవేట్ స్కూల్‌కి వెళ్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి, వారిని ప్రోత్సహించి విద్యార్థులను ప్రభుత్వ బడులకు పంపేలా చొరవచూపారు. ఈ సందర్భంగా నెంటూర్ ప్రధానోపాధ్యాయులు కనకరాజు మాట్లాడుతూ ప్రైవేట్ బడులకు పంపకుండా ప్రతిఒక్కరు ప్రభుత్వ బడులకు పంపాలని, ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేట్ బడులకు ధీటుగా విద్యాబోధన చేస్తున్నామని విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహనా కల్పించారు. ఈ అక్షరాబ్యాస కార్యక్రమంలో స్థానిక ఉపాధ్యాయులు శ్రీనివాస రావు, కరుణ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

స్థానిక సమరంకు సై అంటున్న నేతలు

• సిద్దిపేట జిల్లా పరిషత్ స్థానంపై తూముకుంట అంక్షారెడ్డి దృష్టి
• గజ్వేల్ మున్సిపల్ స్థానంపై భాస్కర్ కన్ను
• చైర్మన్ పదవి ఇస్తా అంటే పార్టీలకు వస్తామంటున్న మరో నేత
• భాస్కర్‌కు మాటిచ్చామని అంటున్న పార్టీ అధిష్టానం





నవతెలంగాణ -గజ్వేల్

శాసనసభ , పార్లమెంటు ఎన్నికల సమరం ముగిసింది, ఫలితాలు అసెంబ్లీ ఎన్నికల్లో సిద్దిపేట జిల్లాలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు గెలుపొందారు. ఇటీవల మెదక్ పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ పార్టీ కొన్ని నియోజకవర్గాల్లో ప్రథమ, రెండవ, మూడో స్థానంలో నిలిచింది. చివరికి మెదక్ పార్లమెంటు స్థానం బీజేపీకి దక్కిందని చెప్పాలి. ఈ ప్రభావం వచ్చే అన్ని స్థానిక సంస్థల ఎన్నికలలో ఉంటుందని స్థానిక అన్ని పార్టీల క్యాడర్ భావిస్తుంది. అందరి దృష్టి స్థానిక సంస్థల ఎన్నికలపై పడింది. స్థానిక ఎన్నికల కోసం అధికారులు కసరత్తు చేస్తున్న నేపథ్యంలో ఆయా పార్టీలో ప్రాదేశిక కదిలికలు ప్రారంభమై చెప్పాలి. పదవులు ఆశీస్తులు నేతలు టికెట్ల కోసం ప్రయత్నాలు ప్రారంభించారు. ముఖ్యంగా జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచులు, సింగిల్ విండో డైరెక్టర్ పదులపై ఆశలు పెట్టుకున్న నేతలు పెద్ద ఎత్తున కండువాలు మార్చుకున్నారు. ఆయా పార్టీలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌తో పాటు వార్డ్ కౌన్సిల్ పదవి కావాలని ఆశించి తమకు దక్కాలని నియోజకవర్గ బాధ్యులతో మాట తీసుకొని కండువా మార్చుకున్నారు. జిల్లా పరిషత్, డిసిసిబి చైర్మన్‌తో పాటు కార్పొరేషన్ చైర్మన్ పదవుల కోసం అధికార పార్టీలో చేరికలు జోరుగా జరిగాయి. దీంతో గజ్వేల్ నియోజకవర్గంతో పాటు ఇతర నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ఓటు బ్యాంకు భారీ ఎత్తున పెరిగింది. అదే స్థాయిలో బీజేపీ సైతం ఓటింగ్ శాతం ఉన్నది. బీఆర్ఎస్ పార్టీ సిద్దిపేట జిల్లాలో గజ్వేల్, దుబ్బాక మినహా మిగతా చోట్లలో మూడో స్థానంలో నిలిచింది. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారం ఉండగా బీజేపీ కేంద్రంలో అధికారంలో ఉంది. ఈ రెండు పార్టీలకు బీఆర్ఎస్ నుంచి వలసలు వెళ్లే పరిస్థితి మళ్లీ కనిపిస్తుంది. ముఖ్యంగా అధికార కాంగ్రెస్ పార్టీకి నియోజకవర్గస్థాయి నేతకు పదవుల పంపకం తలకు మించిన భారంగా మారింది.

జిల్లా పరిషత్ చైర్మన్ పదవిపై అంక్షారెడ్డి ఆశలు

సిద్దిపేట జిల్లా పరిషత్ చైర్మన్ పదవిపై గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి కూతురు సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షురాలు తూముకుంట అంక్షారెడ్డి దృష్టి పెట్టారు. వచ్చే శాసనసభ ఎన్నికల్లో పోటీ చేయాలని ఇప్పటి నుంచే ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ ముందుగా వచ్చే జిల్లా పరిషత్ ఎన్నికల్లో నిలబడి సిద్దిపేట జిల్లా పరిషత్ చైర్మన్ పదవిని దక్కించుకునేందుకు ప్రయత్నాలు ఇప్పటి నుంచే ప్రారంభించారు. అంక్షారెడ్డిని ఎమ్మెల్యే చేస్తామని మాజీ ఎమ్మెల్యేలు మైనంపల్లి హనుమంతరావు, జగ్గారెడ్డిలు మాటిచ్చిపోయారు. ముందుగా వచ్చే ఎన్నికలపై దృష్టి పెడితే వచ్చే అసెంబ్లీ ఎన్నికలపై ఆ ప్రభావం ఉంటుందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.



గజ్వేల్ మున్సిపల్ పీఠంపై భాస్కర్ కన్ను

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ పదవిపై మున్సిపల్ మాజీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్ కన్ను వేసి మళ్లీ బీఆర్ఎస్ పార్టీ బీజేపీకి అక్కడి నుంచి కాంగ్రెస్ పార్టీకి చేరుకున్నారు. పార్టీలో చేరే ముందు మాజీ ఎమ్మెల్యేలు నర్సారెడ్డి, మైనంపల్లి హనుమంతరావుతో మాట తీసుకొని కాంగ్రెస్ పార్టీలో చేరారు. వచ్చే ఎన్నికల్లో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో చైర్మన్ పదవి దక్కించుకునేందుకు అవకాశాలు అనుకూలంగా ఉంటే గాడి పల్లి భాస్కర్‌కు చైర్మన్ పదవి దక్కే అవకాశం ఉంది. మున్సిపల్ పాలకవర్గం జనవరి 26, 2025తో ముగుస్తుంది. మరో నేత కూడా ఆ లోపే కాంగ్రెస్ కండువా కప్పుకోవాలని ప్రయత్నం చేస్తున్నారు. ప్రస్తుతం ఆ కుటుంబం నుంచి యువనేతను కాంగ్రెస్‌లోకి పంపాలని చూస్తున్నారు. అయితే గాడిపల్లి భాస్కర్‌కు మున్సిపల్ చైర్మన్ పదవి మెండుగా దక్కే అవకాశం ఉంది.

నర్సారెడ్డికి తలనొప్పే

ఇదిలాఉండగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో మొత్తం ప్రస్తుతం 20 వార్డులు ఉండగా కాంగ్రెస్ పార్టీ నుంచి ఒక్కొక్క వార్డుకు నలుగురు ఐదుగురు చొప్పున పోటీలో ఉండే అవకాశం ఉంది. ఇది గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డికి తలనొప్పిగా మారే అవకాశం లేకపోలేదు. ప్రస్తుతం ఉన్న జెడ్పిటిసి, ఎంపీపీ, జిల్లా పరిషత్, సింగల్ విండో పదవులకు పోటీ ఎక్కువగా ఉంది. చాలామంది ఆశిస్తున్న నేపథ్యంలో గజ్వేల్, సిద్దిపేట, దుబ్బాక, హుస్నాబాద్, చేర్యాల మున్సిపల్‌తో పాటు మండల పరిషత్, జెడ్పిటిసి, సర్పంచుల పదవులకు నాయకులు కుస్తీ పట్టే అవకాశం ఉంది.



అసెంబ్లీ ఎన్నికలకు ముందు

కాంగ్రెస్ ఒక జడ్పిటిసి, 13 ఎంపీటీసీలు, 17 మాజీ సర్పంచులు, పదిమంది కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ 14 జెడ్పిటిసిలు, 200 ఎంపీటీసీలు, 380 మంది మాజీ సర్పంచులు, 98 మంది కౌన్సిలర్ సభ్యులు, బీజేపీ నాలుగు ఎంపీటీసీలు, 12 మంది మాజీ సర్పంచులు, 8 మంది కౌన్సిల్ సభ్యులు ఉండేవారు.

ఎన్నికల తర్వాత....

కాంగ్రెస్ ఒక జడ్పిటిసి, 32 మంది ఎంపీటీసీలు, 78 మంది మాజీ సర్పంచులు, 13 మంది కౌన్సిల్ సభ్యులు, బి ఆర్ ఎస్ పార్టీ 14 జెడ్పిటిసిలు, 175 ఎంపీటీసీలు, 308 మాజీ సర్పంచులు, 95 కౌన్సిల్ సభ్యులు, బీజేపీ కేవలం 10 మాజీ సర్పంచులు, మూడు కౌన్సిల్ సభ్యులు మాత్రమే మిగిలారు. ఎన్నికల ముందు ఎన్నికల తర్వాత పార్టీ కండువలు మారడం వల్ల అన్ని పార్టీల్లో అంతర్ మదం ప్రారంభమైంది. స్థానిక సంస్థల ఎన్నికల్లోపై చేయి సాధించాలని అన్ని పార్టీల్లో పట్టు నిలుపుకోవాలని ప్రయత్నం చేస్తున్నాయి.

మోడల్ స్కూల్‌లో ఖాళీల భర్తీకి అవకాశం

నవతెలంగాణ -దుబ్బాక

దుబ్బాక పురపాలిక పరిధిలోని లచ్చపేట మోడల్ స్కూల్‌లో అర్హత ప్రవేశ పరీక్షల్లో ఎంపికైన విద్యార్థులకు ఏడు నుంచి పదవ తరగతిలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి, అలాగే ఇంటర్‌లో నూతన ప్రవేశాలకు ప్రభుత్వం అవకాశం కల్పిస్తుందని ప్రిన్సిపాల్ సుప్రియ తెలిపారు. ఆరో తరగతికి సంబంధించి మొదటి వెయిటింగ్ జాబితాను మోడల్ స్కూల్, దుబ్బాకలోని ఎంఈఓ కార్యాలయాల వద్దనున్న నోటీసు బోర్డులో అతికించడం జరిగిందన్నారు. ఎంపికైన విద్యార్థులు సరైన ధ్రువపత్రాలు సమర్పించి ప్రవేశాలు పొందాలని సూచించారు. అలాగే ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ, బైపీసీసీ, సీఈసీ, ఎంఈసీ గ్రూపుల్లో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.

బాబా దర్శనానికని వెళితే.. బైక్ చోరీ

నవతెలంగాణ-దుబ్బాక

బాబా దర్శనానికి అని వెళ్లే బైక్ చోరీకి గురైన ఘటన దుబ్బాక పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్ద చీకోడ్ శివార్లలో శనివారం జరిగింది. ఎస్ఐ వీ.గంగరాజు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం అంతారం గ్రామానికి చెందిన సింగీతం వీరన్న (31) తన సోదరుడు కాశీనాథంకు చెందిన ఏపీ 28 బీఎం 2993 నెంబర్ గల హెూండా వాహనంపై తండ్రి వసంత్‌తో కలిసి ఈనెల 21 న ఉదయం 7:30 కు దుబ్బాక మండలంలోని చీకోడ్ సమర్థ ఆశ్రమంలోని బాబా దర్శనానికి వెళ్లారు. బాబా దర్శనం చేసుకుని సాయంత్రం ఐదు గంటలకు తిరిగి వచ్చేసరికి బయట నిలిపి ఉంచిన వీరి వాహనం కనిపించలేదు. చుట్టుపక్కల వెతికినా ఆచూకి దొరకలేదు. గుర్తు తెలియని దుండగులు ద్విచక్ర వాహనాన్ని చోరీకి చేసినట్లు గుర్తించి శనివారం దుబ్బాక పోలీసులకు ఫిర్యాదు చేశారు. వీరన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఏకకాలంలో రుణమాఫీ హర్షణీయం

• కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి



నవతెలంగాణ-బెజ్జంకి

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం గత ఐదేళ్ల కాలానికి తీసుకున్న పంట రుణాల్లో ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేసి రైతులను రుణ విముక్తులను చేయడం పట్ల కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి హర్షం ప్రకటించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.లక్ష రుణమాఫీ ప్రకటించి కాలయాపన చేసి ఎన్నికల అస్త్రంగా వినియోగించుకుందని.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం ఏకకాలంలో రుణమాఫీ చేస్తామని ప్రకటించి రైతు పక్షపాతిగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నిలిచిందని రత్నాకర్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు.

ఏఎస్ఐ వహీద్ పాషాకు ఘన సన్మానం



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న వహీద్ పాషా కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా శనివారం సీఐ కార్యాలయంలో ఏఎస్ఐ వహీద్ పాషాను సీఐ పీ.శ్రీనివాస్, ఎస్ఐ వీ.గంగరాజు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. వహీద్ పాషా దుబ్బాక పోలీస్ స్టేషన్‌లో గత రెండేళ్లుగా ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ పాషా సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది ఉన్నారు.

పెండింగ్ నిధులను విడుదల చేయాలి



• మంత్రికి చెరకు శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి

నవతెలంగాణ- దుబ్బాక

నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల్లో అభివృద్ధి కోసం పెండింగ్‌లో ఉన్న నిధులను విడుదల చేయాలని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి జిల్లా ఇంచార్జి మంతిత్రి కొండా సురేఖను కోరారు. ఈ మేరకు శనివారం ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖను శ్రీనివాస్ రెడ్డి సచివాలయంలో కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. మున్సిపల్ పరిధిలో పలు అభివృద్ధి పనుల నిర్వహణ, పలు దేవాలయాల అభివృద్ధి పనుల కోసం, అలాగే ఇదివరకే పెండింగ్‌లో ఉన్న నిధుల్ని విడుదల చేయాలని శ్రీనివాస్ రెడ్డి మంత్రిని కోరారు. దుబ్బాక నియోజకవర్గంలోని పలు ఆలయాల అభివృద్ధి పనులు, దుబ్బాక మున్సిపల్ పెండింగ్ నిధుల గురించి నియోజకవర్గ పరిధిలోని పలు ప్రారంభోత్సవ కార్యక్రమాలపై చర్చించడం జరిగిందని, ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించారని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో దౌల్తాబాద్ మాజీ ఎంపీటీసీ గొడుగుపల్లి స్వామి,టీపీసీసీ స్టేట్ సోషల్ మీడియా సెక్రటరీ గణేష్ పంచమి, దొమ్మట గ్రామాధ్యక్షుడు స్వామి, మైనార్టీ నాయకులు అభిద్ తదితరులున్నారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని అమీరాబాద్ గ్రామంలో గల ఓ హెూటల్లో శనివారం పేకాట ఆడుతున్నారన్న నమ్మదగిన సమాచారంతో పోలీసులు దాడులు చేశారు. ఈ దాడి లో పేకాట ఆడుతున్న ఏడుమందిని పోలీసులు పట్టుకున్నారు. వారి వద్ద నుంచి రూ.15,640 నగదు పట్టుబడిందని.. వారిపై కేసు కూడా నమోదు చేశానని ఎస్ఐ రామునాయుడు తెలిపారు. గ్రామాల్లో పేకాట ఆడినట్టు తమ దృష్టికి వస్తే సహించేది లేదన్నారు. వారిపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొట్టి ఇద్దరికి గాయాలు

నవతెలంగాణ-జోగిపేట

గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలైన ఘటన శని వారం రాత్రి అందోల్ గురుకుల పాఠశాల ప్రధాన రహదారిపై జరిగింది. వివం -ల్లోకి వెళ్తే.. అల్లాదుర్గం మండలం ముస్తాపూర్ గ్రామానికి చెందిన కుక్కల రాము లు, మహేష్‌లు జోగిపేట నుంచి సంగారెడ్డి వైపు బైకుపై వెళ్తున్నారు. ఈ నేప థ్యంలో అందోల్ గురుకుల పాఠశాల వద్ద గుర్తు తెలియని వాహనం వారిని ఢీకొంది. ఇద్దరి కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. వారిని 108 ఈఎంటి శ్రీనివాస్, పైలెట్ కృష్ణమూర్తిలు వాహనంలో తీసుకువచ్చి ప్రభుత్వ ఆసుపత్రికి చేర్చి ప్రథమ చికిత్స చేయించారు. వారికి మెరుగైన వైద్య చికిత్సల కోసం సంగారెడ్డికి తరలిం చారు. ఘటనా స్థలానికి పోలీసులు చేరుకొని విచారణ చేపడుతున్నారు.

రైతుబంధు అందరికీ అందేలా చూడాలి



• నకిలీ విత్తనాలు అరికట్టాలి
• జడ్పీ చైర్ పర్సన్ వేలేటి రోజా రాధాకృష్ణ శర్మ

నవతెలంగాణ-సిద్దిపేట

రైతు బంధువు అందరికీ అందేలా చూడాలని జెడ్పీ చైర్ పర్సన్ వేలేటి రోజా రాధాకృష్ణ శర్మ వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, విద్యా-వైద్యం స్థాయి సంఘాల సమావేశాలు రోజా శర్మ అధ్యక్షతన జరిగాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురు కాకుండా, నాణ్యమైన విత్తనాలను రైతులకు అందేలా చూడాలని, నకిలీ విత్తనాలు అరికట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. పశువులకు ఎలాంటి వ్యాధులు రాకుండా జాగ్రత్త చర్యలు తీసుకొని టీకాలు వేయించాలని సూచించారు. పాడి పరిశ్రమ అభివృద్ధిలో భాగంగా పాడి రైతులకు ఇచ్చే లాభాలు వాటిపై రైతులకు అవగాహన కల్పించి, చైతన్యవంతం చేయాలన్నారు . నాటిన మొక్కలను సంరక్షిస్తూ సంరక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. మల్టీ ఫ్రూట్స్ చెట్ల పెంపకం వల్ల మంచి లాభాలు వస్తున్నాయని, రైతులకు వాటి పట్ల ప్రోత్సహించాలని కోరారు. అదే విధంగా సొంత వ్యవసాయ భూములలో చేపల పెంపకానికి అవకాశం చాలా ఉందన్నారు.

ఈ సంవత్సరం స్కూల్ యూనిఫామ్‌లు ముందుగానే రావడం జరిగిందని, విద్యార్థులకు అందజేయాలని తెలిపారు. అదే విధంగా హాస్టల్లో మెనూ తప్పక పాటించాలని, ఎక్కడైనా సమస్య ఉంటే కోఆర్డినేషన్‌తో పరిష్కరించాలని సూచించారు. చేనేతలకు చేయూత కింద ఇంతవరకు జిల్లాలో చేపట్టిన కార్యక్రమాలపై అడిగి తెలుసుకున్నారు. బడిబాట కార్యక్రమం జిల్లాలో ఏ విధంగా జరుగుతుందని, విద్యార్థుల సంఖ్య పెంచుతూ, విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లే విధంగా ప్రోత్సహించాలని, ఇప్పటివరకు జిల్లాలో ఉన్న పాఠశాలలో విద్యార్థుల వివరాలపై పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా అభివృద్ధికి సహకరిస్తున్న నాయకులకు, అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసిలు సూకూరు లక్ష్మి, యాదగిరి, లక్ష్మి , కొండల్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం రైతులకు శాపం



నవతెలంగాణ-రాయపోల్

కిందికి వేలాడుతున్న విద్యుత్ తీగలు ప్రమాదానికి పొంచి ఉన్నాయని వాటిని సరిచేయాలని పలుమార్లు సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడంలేదని మండలంలోని వీరారెడ్డిపల్లి గ్రామానికి చెందిన పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదకరంగా ఉన్న ఎల్టి లైన్ కిందికి ఉండగా దానిని సరిచేయాలని అటు ప్రజాప్రతినిధులకు ఇటు సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు విన్నవించుకున్నా ఫలితం లేకుండా పోయిందని రైతులు వాపోతున్నారు. ప్రమాదం జరగకముందే విద్యుత్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. వెంటనే వీరారెడ్డిపల్లి గ్రామంలో వ్యవసాయ బోరుల వద్ద కిందికి వేలాడుతున్న ప్రమాదకరంగా విద్యుత్ తీగలు సరిచేయాలని లేనిపక్షంలో ఆందోళన చేపడుతామని రైతులు హెచ్చరించారు. గత రెండు సంవత్సరాల నుంచి ఈ విషయాన్ని సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి కిందికి వేలాడుతున్న విద్యుత్ తీగలు సరిచేసి ప్రమాదాలు జరగక ముందే మరమ్మతులు చేపట్టాలని గ్రామ రైతులు కోరుతున్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే అందుకు విద్యుత్ అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని గ్రామ రైతుల హెచ్చరిస్తున్నారు.

రైల్వే బాధితులకు తగు న్యాయం చేయాలి



• మంత్రి పొన్నంను కలిసిన బాధితులు

నవతెలంగాణ- సిద్దిపేట

రైల్వే బాధితులకు తగు న్యాయం చేయాలని, భూములు కోల్పోయిన వారికి మార్కెట్ ధరకు అనుగుణంగా నష్టపరిహారం ఇప్పించాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి విన్నవించుకున్నట్లు రైల్వే బాధితులు తెలిపారు. శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో మంత్రిని కలిసి బాధితులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దకోడూర్, మందపల్లి శివారు ప్రాంతంలో రైల్వే లైన్‌లో పోయిన స్థలాలకు బదులుగా వేరొక దగ్గర స్థలాలు ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. సర్వే నంబర్ 301, 68/1/అ, 68/1/ఆ, 303 ఇట్టి సర్వే నంబర్‌లో వందల మంది పిల్లల చదువులకు, పెళ్లిల కోసం ప్లాట్లు కొనుక్కున్నట్లు తెలిపారు. నిరుపేదలైన తమ స్థలాలను రైల్వే వారు దౌర్జన్యంగా రైల్వే లైన్ కోసం తీసుకోవడం, మాకు ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడం, వందలాది మంది ప్లాట్లు కోల్పోతున్నామన్నారు. లక్షల్లో డబ్బులు పెట్టి తాము కొంటే ప్రభుత్వం వేలల్లో నష్టపరిహారం ఇవ్వాలని చూస్తున్నారని, మాకు ప్లాట్లకు బదులు ప్లాట్లు ఎక్కడైనా ఇవ్వాలని, లేదా ఈ సమస్యకు పరిష్కారం కొరకు, తమకు న్యాయం జరిగే వరకు ఎక్కడికైనా వెళ్తామన్నారు. మంత్రి సానుకూలంగా స్పందించి భూబాధితులకు తగిన న్యాయం చేస్తానని చెప్పినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాధితులు, నాయకులు శేఖర్, అంజి తదితరులు పాల్గొన్నారు.

వీవీఆర్ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సాయం

దాతలు ముందుకు వచ్చి సాయం అందించాలి

యువజన నాయకుడు వి.ప్రవీణ్ రెడ్డి

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపల్ పరిధిలోని గాంధీనగర్‌లో నివసించే సయ్యద్ అమీర్ ప్రమాదవశాత్తు ఇటీవల బిల్డింగ్ పై నుండి జారిపడి తీవ్రంగా గాయపడ్డాడు. సూరారంలోని మల్లారెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న యువజన కాంగ్రెస్ నాయ కుడు ప్రవీణ్ రెడ్డి వీవీఆర్ ఫౌండేషన్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10,000 ఆర్థిక సాయాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. బాధితుడిని ఆదుకోవాలని ప్రవీణ్ రెడ్డి దాతలను సోషల్ మీడియా ద్వారా విజ్ఞప్తి చేశారు. ప్రవీణ్ రెడ్డి పిలుపుకు స్పందించి మున్సిపల్ యువ కులు నాని, ముజ్జు మరియు వారి యువజన సంఘం స్వచ్ఛ ందంగా ముందుకు వచ్చి రూ.15,000 సహాయాన్ని అంద జేశారు. ఆ యువకులను ప్రవీణ్ రెడ్డి అభిన ందించారు. యువకుడి పరిస్థితి చాలా సీరియస్‌గా ఉందని దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహకారం అందించాలని విజ్ఞప్తి చేశా రు. కార్యక్రమంలో మున్సిపల్ యువకులు అహ్మద్ జలీల్, షానవాస్, దిగంబర్, అజ్జు, చిన్ను తదితరులు పాల్గొన్నారు.



విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

నవతెలంగాణ-జోగిపేట



కరెంటు షాక్‌తో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన ఆందోల్ మండల పరిధిలోని తాడుమనూరు గ్రామంలో శనివారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. గ్రామానికి చెందిన కుమ్మరి నర్సింలు(54) శుక్రవారం రాత్రి కుందేళ్ల వేటకు వెళ్లాడు. అక్కడ నేలపై కరెంటు తీగ కిందపడి ఉండగా.. దానికి కరెంటు ఉందనే విషయం గమనించకుండా వైరు ను తీయబోయాడు. దాంతో కరెంట్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య మాణెమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ అరుణ్ కుమార్ గౌడ్ తెలిపారు. పోస్టుమార్టల నిమిత్తం మృతదేహాన్ని జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించినట్టు చెప్పారు.